షణ్ముఖ
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
సంపుటి : 2 సంచిక : 8 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 15 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 8 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 15 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-



## యువతకు 20 లక్షల ఉద్యోగాలు

- ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతా..
- పారిశ్రామిక పాలసీ రూపకల్పనపై చంద్రబాబు కీలక నిర్ణయం
- గడచిన ఐదేళ్లలో 227 ఎంఓయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేకపోయింది
- పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు, ఎవరూ మనుగడ సాధించలేని పరిస్థితి ఉంది
- పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా అప్పులు పెట్టారు
- "ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా ప్రభుత్వ విధానం.

**అమరావతి**

పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గడచిన ఐదేళ్లలో 227 ఎంఓయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు, ఎవరూ మనుగడ సాధించలేని పరిస్థితి ఉందని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా అప్పులు పెట్టారని విమర్శలు చేశారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదని గుర్తుచేశారు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని - మిగతా3లో

# పోరాట యోధుడు రఘురామకృష్ణరాజు



- 'ఆర్ఆర్ఆర్'లా సంచలనాలు సృష్టించాలి
- డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అసెంబ్లీలో చంద్రబాబు
- రఘురామ నైజం ఇదే.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- "2021మే 14వ తేదీన సుమోటోగా కేసు పెట్టారు
- ప్రభుత్వాన్ని కూలదోయడంలో రాజద్రోహం కేసు టీవీ 5, ఏబీఎన్‌తో కలిసి రఘురామ కుట్ర చేశారు అన్నారు
- 9 గంటలకు ఫిర్యాదు ఇచ్చి 10 గంటలకు ఎఫ్ఐఆర్ చేసి 2 గంటలకు హైదరాబాద్ వచ్చి రఘురామను అరెస్టు చేశారు
- జగన్ హయాంలో శుక్రవారం వస్తే ఎక్కడికక్కడ కూల్చివేతలు, అరెస్టులు చేశారు.
- అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి**

పోరాట యోధుడు రఘురామకృష్ణరాజు అని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు గురువారం బాధ్యతలు చేపట్టిన తర్వాత అసెంబ్లీ లో సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ - మిగతా3లో

### ఆ విషయంలో సీఎం చంద్రబాబు తక్షణమే చర్యలు తీసుకోవాలి

హైకోర్టు ఉద్యోగుల లేఖ

జగన్ ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేసినా... నివేదిక ఇవ్వలేదని ఆవేదన

ఈ ప్రభుత్వంలో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, కొత్త పీఆర్సీని ప్రకటించాలని విజ్ఞప్తి

డీఏలను వీలైనంత త్వరగా విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి

## మండలిలో లోకేష్ ఉగ్రరూపం

- మండలిలో వైసీపీ నేతలపై మంత్రి నారా లోకేశ్ ఫైర్
- శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించారు
- అందుకే ఆనాడు చంద్రబాబు బాయ్ కాట్ చేశారని వెల్లడి
- జగన్ రెడ్డి కుటుంబం గురించి తాము ఏనాడూ మాట్లాడలేదని స్పష్టీకరణ



**విజయవాడ**

మండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఫైర్ అయ్యారు. జగన్ కుటుంబం గురించి తాము ఏనాడూ మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు సభకు రాలేదంటూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని సీరియస్ అయ్యారు.గత వైసీపీ పాలనలో చంద్రబాబు నాయుడు - మిగతా3లో

# క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ ఉండకూడదు

- క్రిమినల్ మెంటాలిటీ ఉన్న వ్యక్తి రాజ్యాన్ని ఏలితే..
- గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసింది
- దురదృష్టవశాత్తు 2019లో నేరస్తులు అధికారంలోకి వచ్చారు
- నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకు చూశాం
- వైసీపీ పాలనపై అసెంబ్లీలో పవన్‌కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి**

క్రిమినల్ మెంటాలిటీ ఉన్న వ్యక్తి రాజ్యాన్ని ఏలితే ఎవ్వరినైనా బలి చేస్తారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఏపీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు ప్రకటన అనంతరం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ ఉండకూడదని 2014లో వారిని నిలువరించామన్నారు. అయితే 2019లో అలా కుదరలేదని.. ఆ సమయంలో క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ జరిగాయని చెప్పారు. నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకు చూశామని పేర్కొన్నారు. క్రిమినల్స్ మైంట్‌సెట్‌తో ఉన్న వ్యక్తులు అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి, రాజ్యాంగ విధానాలకు, వ్యవస్థలకు గౌరవం ఇవ్వరని విమర్శించారు. సుప్రీం కోర్టు జడ్జిలను వదలలేదు, పార్టీ కార్యకర్తలను వదలలేదని వివరించారు. సొంతపార్టీ ఎంపీని కూడా దారుణంగా హింసించిన చరిత్ర గత పాలకులదని అన్నారు. ఆ క్రమంలో సుప్రీంకోర్టు జడ్జీలు, పార్టీల్లోని కార్యకర్తలు, సొంత పార్టీ - మిగతా3లో






## ఉద్యోగ పరీక్షల షెడ్యూల్‌పై విద్యార్థులు నిరసన

- ఒకే రోజు, ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని డిమాండ్
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో నిరసన
- అభ్యర్థుల ప్రయోజనంతోపాటు, అవకతవకలకు అవకాశం లేని కేంద్రాల్లో ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామని కమిషన్ వెల్లడి
- మరోవైపు కమిషన్ కార్యాలయం వద్ద విధ్వంసానికి పాల్పడిన 12 మందిపై పోలీసులు కేసు నమోదు

# మండలిలో లోకేష్ ఉగ్రరూపం

-మొదటిపేజీ తరువాయి

ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని.. మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తన తల్లిని అవమానించిన తర్వాతే బాయ్ కాట్ చేశారని గుర్తు చేశారు. శాసన మండలిలో వైసీపీ దుష్ప్రచారంపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 'చంద్రబాబు నాయుడు పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు హౌస్‌కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తుపెట్టుకోండి మీరు. గౌరవ సభ అయిన తర్వాత వస్తా అన్నారు. ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు కూడా అదే విధంగా పెడుతున్నారు. నా తల్లిని అవమానించి రోజు మీకు గుర్తులేవా ఇవన్నీ. అవమానించలేదని మీరు ఏవిధంగా మాట్లాడతారు' అని నారా లోకేష్ ప్రశ్నించారు.'షర్మిలను అవమానిస్తారు, విజయలక్ష్మిని అవమానిస్తారు, నా తల్లిని అవమానిస్తారు. ఇవన్నీ గుర్తులేవా మీకు. నేను కూడా మాట్లాడవచ్చు. కానీ ఏనాడూ మేం మాట్లాడలేదు. జగన్ కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు. మా సభ్యులు ఏనాడూ మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానిస్తే కూర్చోమంటారా? 2022 వరకు చంద్రబాబు నాయుడు ప్రతి రోజూ హౌస్ కు



వచ్చి.. నిలబడ్డారు. సింగిల్‌గా సింహంలా నిలబడ్డారు' అని లోకేష్ వ్యాఖ్యానించారు.'నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక చంద్రబాబు సభను బాయ్ కాట్ చేసి బయటకు వెళ్లారు. మా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా. జగన్ కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారు రాలేదు. తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడుతున్నారు' అని లోకేష్ సీరియస్ అయ్యారు.'ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని బొత్స అన్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? వైసీపీ మండలిపక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్ గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు' అని లోకేష్ వ్యాఖ్యానించారు.శాసనసభలో చంద్రబాబు మాట్లాడుతూ.. 'మాకు ప్రతిపక్ష హోదాలేకుండా చేస్తామన్నారు. ప్రజలు వాళ్లకు ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. ప్రతిపక్ష హోదా నాయకులు ఇచ్చేది కాదు..ప్రజలు ఇవ్వాలి. ప్రజాస్వామ్యంలో హోదాలను ఎవరూ శాసించలేరు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామంటున్నారు. రఘురామను అప్పుడు రాష్ట్రానికి రానివ్వని వాళ్లు.. ఇప్పుడు సభకు రాలేని పరిస్థితి వచ్చింది' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

'ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. అసెంబ్లీని కౌరవసభగా మార్చారు..గౌరవసభ అయ్యాకే వస్తానని శపథం చేశా. జగన్ అవమానించిన వ్యక్తి స్పీకర్ అయ్యారు. జగన్ ఎవరినైతే చంపాలనుకున్నారో.. ఆ వ్యక్తి డిప్యూటీ స్పీకర్ అయ్యారు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# పోరాట యోధుడు రఘురామకృష్ణరాజు

-మొదటిపేజీ తరువాయి

అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి. శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న రఘురామపై దాడి చేయడం దారుణం. లాఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు. కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నించారు. వైద్యపరీక్షల నివేదిక కోర్టులో సమర్పించేందుకు ఆలస్యం చేశారు. రఘురామను తీసుకురావాలని కోర్టు చెబితే తీసుకెళ్లకుండా మొరాయించారు. చివరికి హైదరాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఆ నాటి సీఎం.. రఘురామకృష్ణరాజును పోలీసులతో కొట్టించి, ఆ దశ్యాలను సెల్‌ఫోన్‌లో చూసి పైశాచిక ఆనందం పొందారు. రఘురామ ఎంపీగా పనిచేసిన ఐదేళ్లలో నియోజకవర్గానికి రానియ్యకపోతే.. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా. ఆ నాడు మిమ్మల్ని రాష్ట్రానికి రానీయని వాళ్లు.. నేడు మీ ముందు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది. ఇది.. దేవుడు రాసిన స్క్రిప్టు" అని చంద్రబాబు అన్నారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగు పెట్టనివ్వమని ఛాలెంజ్ చేసిన వాళ్లే ఈ రోజు మీ ముందు సభలో అడుగు పెట్టలేకపోయారు. కర్మ అంత బలంగా ఉంటుంది" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రఘురామకష్ణరాజుకు పవన్ అభినందనలు తెలిపారు. ఆయన పోరాట పటిమను కొనియాడారు.

**రఘురామ నైజం ఇదే..**

పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణమరాజు గుర్తింపు తెచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పదవికి రఘురామను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇవాళ(గురువారం) ఆయన బాధ్యతలు స్వీకరించారు. సభలో డిప్యూటీ సీఎం ప్రకటన సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రఘురామపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**రఘురామకు కల్మషం ఉండదు...**

"విశాఖపట్నంలో గల ఆంధ్రాయూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఫార్మసీ చేశారని.. డిస్టెన్షన్‌లో రఘురామ పాస్ అయ్యారు. ఎడిబుల్ ఆయిల్‌లో కూడా ఆయన వ్యాపారం చేశారు. అప్పట్లో సిరిస్ ఫార్మాను ఆయన స్థాపించారు. డిప్యూటీ స్పీకర్ 2019లో నరసాపూర్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఏదైనా



ఫ్రాంక్‌గా రఘురామ మాట్లాడుతారు. కల్మషం ఉండదు ముందు, వెనుక చూడకుండా మాట్లాడుతారు. ఎక్కడైనా తప్పులు ఉన్నప్పుడు కుండబద్దలు కొట్టినట్టు చెబుతారు. అదే రఘురామకు ఇబ్బందులు తెచ్చింది. జగన్ ప్రభుత్వం ఏపీలో టెర్రరిజాన్ని స్పాన్సర్ చేసింది. అధినేత నిర్ణయాలతో విభేదించినప్పుడు కావాలంటే పార్టీకి దూరంగా ఉంటారు. అయితే రఘురామపై జగన్ ఏవిధంగా కుట్రపన్నారో చూశాం.ముందు బెదిరించారు తర్వాత బయపెట్టారు. ఏకపక్షంగా తన సొంత ఎంపీపై లేని రాజద్రోహం కేసును నమోదు చేసి 2021మే 14న ఆయన పుట్టిన రోజున అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందాలని అరెస్టు చేశారు. ఒక ఎంపీని పోలీసు కస్టడీలో టార్చర్ చేయడం సీఐలు, ఐపీఎస్ అధికారులు దీనిలో పాల్గొనడం ఇదే దేశంలో మొదటిది, ఆఖరు సంఘటన కావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

రఘురామపై విపరీతంగా దాడి చేశారు

"2021మే 14వ తేదీన సుమోటోగా కేసు పెట్టారు. ప్రభుత్వాన్ని కూలదోయడంలో రాజద్రోహం కేసు టీవీ 5, ఏబీఎన్‌తో కలిసి రఘురామ కుట్ర చేశారు అన్నారు. 9 గంటలకు ఫిర్యాదు ఇచ్చి 10 గంటలకు ఎఫ్ఐఆర్ చేసి 2 గంటలకు హైదరాబాద్ వచ్చి రఘురామను అరెస్టు చేశారు. జగన్ హయాంలో శుక్రవారం వస్తే ఎక్కడికక్కడ కూల్చివేతలు, అరెస్టులు చేశారు. గుంటూరు సీఐడీ ఆఫీసులో అయిదుగురు ముసుగులో వచ్చి రఘురామపై విపరీతంగా దాడి చేశారు. కాళ్లు కట్టి లాఠీలు, రబ్బర్ బెల్ట్‌తో ఐదుసార్లు అరికాళ్లపై ఐడెంటిపై చేయలేని విధంగా కొట్టారు. అప్పటికే ఆయనకు హార్ట్ సర్జరీ అయ్యింది. అలాంటిది ఆయన పడుకున్న మంచంపై.. ఆయన గుండెలపై కూర్చోని హింసించారు. మంచానికి ఉండే కాళ్లు కూడా విరిగిపోయాయి. మామూలుగా సీఆర్పీఎఫ్ సెక్యూరిటీ కూడా లేకుండా పంపించేశారు. రచ్చబండ పెట్టి మాజీ ముఖ్యమంత్రి జగన్ బెయిల్ రద్దు చేయమంటావా అన్నారు. సర్కిల్ ఇన్‌స్పెపెక్టర్, హెడ్ కానిస్టేబుళ్లను బయటకు పంపి ముసుగు వేసుకొని వచ్చారు. సాయంత్రం వరకూ కోర్టులో రఘురామ కేసును విచారించకుండా ఆలస్యం చేశారు. ఆరోజు సాయంత్రం 5 గంటలకు గుంటూరు కోర్టులో విచారణ చేయించారు. కస్టడీలో కొట్టిన విషయం కోర్టులో చెబితే.. మళ్లీ కస్టడీకి వస్తావు చంపేస్తామని రఘురామను బెదిరించారు. మేజిస్ట్రేట్ వద్దకు వచ్చాక ధైర్యం చేసి రఘురామ ఆయన కాళ్లు చూపించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు పంపి రిపోర్టులు ఇవ్వాలని అడిగారు" అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**రిపోర్టు తారుమారు చేసి జైలుకు పంపించారు..**


"ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లకుండా రిపోర్టును తారుమారు చేసి రఘురామను జైలుకు పంపారు. ఇదే సమయంలో ఏపీ హైకోర్టులో కూడా కేసు విచారణ జరుగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకు కోర్టు సమావేశం అయ్యింది. రిపోర్టు అడిగితే సాయంత్రం 6 గంటలకు ఇచ్చారు. రఘరామను తీసుకురాలేమని పోలీసులు మొరాయించారు. సుప్రీంకోర్టు వేకేషన్ బెంచ్‌లో కేస్ వేశారు. హైదరాబాద్‌లో మిలటరీ ఆస్పత్రికి రఘురామను రిఫర్ చేశారు. అప్పుడు కూడా మోరాయించారు. ఆయనను తరలించకపోతే తెలంగాణ ఛీఫ్ జస్టిస్ నియమించే న్యాయాధికారి సమక్షంలో పరీక్షలు నిర్వహించి రిపోర్టు ఇవ్వాలన్నారు. మిలటరీ ఆస్పత్రిలో కూడా మభ్యపెట్టే పరిస్థితి చేశారు. సభ్యతగా ఉండదని ఆ వ్యక్తి పేరు చెప్పడం లేదు. మూడురోజుల పాటు ట్రీట్‌మెంట్ ఇచ్చాక సుప్రీంకోర్టు రఘురామకు బెయిల్ ఇచ్చింది. ఇక్కడితో కక్ష ఆగలేదు. నర్సాపూర్ లోక్‌సభ పరిధిలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవిష్కరించారు. విగ్రభా ఆవిష్కరణకు వెళ్లాలనుకుంటే రఘురామను వెళ్లనీయలేదు. ఆయన వెళ్తే పిడుగురాళ్ల, సత్తెనపల్లిలో రైళ్లను తగులబెట్టాలని కుట్ర చేశారు. నియోజకవర్గానికి ఆయనను రానీయకపోతే చివరకు రచ్చబండ పెట్టి ప్రజలకు జరిగిన విషయం చెప్పి వారి ఆదరణ పొందారు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆ విషయంలో సీఎం చంద్రబాబు తక్షణమే చర్యలు తీసుకోవాలి

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీహైకోర్టు ఎంప్లాయూస్ అసోసియేషన్ ప్రతినిధుల గురువారం లేఖ రాశారు. జగన్ ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేసినా... నివేదిక ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి, కొత్త పీఆర్సీని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో %×.=%ని మంజూరు చేయాలని తాము కోరుతున్నామని అన్నారు.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచేలా చూడాలని కోరారు. హైకోర్టు విభజన సమయంలో, తక్కువ వ్యవధిలో, తెలంగాణ నుంచి ఉద్యోగులందరూ కుటుంబాలను విడిచిపెట్టి ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చారని తెలిపారు. వారికి తగిన వసతి కల్పించడంలో చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. హైకోర్టు ఉద్యోగులకు నామమాత్రపు చెల్లింపు ప్రాతిపదికన ఇంటి స్థలాలను కేటాయించడానికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజువారీ జీవన వ్యయంలో భారీ పెరుగుదల దృష్ట్యా పెండింగ్‌లో ఉన్న డీఏలను వీలైనంత త్వరగా విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

కాగా.. హైకోర్టు ఉద్యోగులు కొన్ని రోజుల క్రితం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.






వినతిపత్రం అందజేశారు. వేతన సవరణ కమిటీ(పీఆర్సీ)ని ఏర్పాటు చేసి, ఆరునెలల్లో కొత్త పీఆర్సీ అమలు చేయాలని కోరారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు విజ్ఞప్తికి అనుగుణంగా అదనపు ఉద్యోగాలు మంజూరు చేయాలని కోరారు

## యువతకు 20 లక్షల ఉద్యోగాలు..




-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సహించగలిగామని ఉద్ఘాటించారు. ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమేనని సీఎం చంద్రబాబు తెలిపారు.

**యువతకు 20 లక్షల ఉద్యోగాలు..**

"2047కి భారత్ నెంబర్‌వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండాలనేలా ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్ ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం. ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఏపీ గ్లోబల్ డెస్టినేషన్‌గా..**

"ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా ప్రభుత్వ విధానం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ అన్ని రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. మొత్తంగా 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలన్నది మా లక్ష్యం. 20 లక్షల మంది ఉపాధి పొందేలా ఈ విధానాలు రూపొందించాం. రూ. 83 వేల కోట్ల మేర విదేశీ పెట్టుబడులు రావాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం. అలాగే 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశాం. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశాం. ఏ విధానమైనా యువతకు ఉపాధి కల్పించటమే ప్రధాన ఉద్దేశం.ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన ఈ పాలసీలు రూపొందాయి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ ఉండకూడదు

-మొదటిపేజీ తరువాయి

ఎంపీ అయిన ట్రిపుల్ ఆర్‌ను వారు వదల లేదన్నారు. ఆయన్ని శారీరకంగానే కాదు.. మానసికంగా కూడా హింసించారని గుర్తు చేశారు. ఆ సమయంలో ట్రిపుల్ ఆర్‌ను అరెస్ట్ చేస్తారనుకున్నాం.. కానీ థర్డ్ డిగ్రీ మెథడ్ వాడడంతో భయం కలిగిందన్నారు. దీంతో తామకు ఆవేదన కలిగిందని చెప్పారు. అయితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు



చీలనివ్వకూడదన్న తన కోరిక వల్లే.. నేడు డిప్యూటీ స్పీకర్‌గా మిమ్మల్ని చూస్తున్నామని పవన్ పేర్కొన్నారు. అందరం కలసి ప్రజాస్వామ్యాన్ని కాపాడినందుకు ఈ సభకు ధన్యవాదాలు తెలిపారు. ఇక మీ మాటకు పదనుతోపాటు హస్యం సైతం ఉంటుందన్నారు. కర్మ ఎవ్వరిని వదలదు... మీ నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వమన్న వారు ఇప్పుడు సభకు రాలేక పోయారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను పరోక్షంగా విమర్శించారు. ప్రస్తుతం మమ్మల్ని ఎదుర్కొవాలంటే వారికి భయం కలుగుతుందన్నారు. సీఎం చంద్రబాబును సైతం ఇబ్బందులు పాలు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాను సైతం ఎంతో ఆవేదన చెందానని చెప్పారు. ఆ క్రమంలోనే నాడు ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని తాము బయటకు వచ్చామని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి నిరంతర పహారా కాశామని చెప్పారు. అయితే మీ సెన్స్ ఆఫ్ హ్యూమర్‌ను కోల్పోకోండి.. అదే సమయంలో ప్రజాస్వామ్యం విలువను సైతం కాపాడాలన్నారు. చట్టసభలలో హుందాతనం పోవడం మూలంగానే మీ ఇళ్లల్లోకి వచ్చి మీ వాళ్లను తిడతాం.. రేపులు చేస్తామన్న వ్యాఖ్యలకు ఆజ్యం పడిందన్నారు. సోషల్ మీడియాలో జరగుతున్న అపసవ్య విధానాలను ఈ సభ ద్వారా సరి చేయాలన్నారు. అలాగే సోషల్ మీడియా అబ్యూస్ ప్రొటెక్షన్ బిల్లు సాధ్యమైనంత త్వరగా రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. హోంమంత్రినే కాదు.. ఇంట్లోని ఆడవాళ్లను సైతం వదలడం లేదు.. ఒక శాడిస్టిగ్‌గా తయారయ్యారన్నారు. మార్పు తెస్తామని ప్రజలు మనపై అపారమైన నమ్మకముంచారని తెలిపారు. మీరు మీ హస్యాన్ని కోల్పోవద్దన్నారు. అదే సమయంలో విలువలను నెలకొల్పుతారని తాను ఆశిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామకు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

## వైసీపీకి ఎదురుదెబ్బ




-మొదటిపేజీ తరువాయి

వెల్లడించింది. గతంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అనర్హుడు అంటూ మండలి ఛైర్మన్ వేటు వేశారు. దీంతో రఘురాజు హైకోర్టులో సవాలు చేశారు. వాదోపవాదాలు విన్న తరువాత మండలి ఛైర్మన్ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుపడుతూ రఘురాజు అనర్హత వేటు చెల్లదని, ఆయన ఎమ్మెల్సీగా కొనసాగొచ్చని తీర్పునిచ్చింది. హైకోర్టు తాజాగా ఇచ్చిన ఉత్తర్వుతో ఎన్నిక నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

**అసలు ఏం జరిగిందంటే ?**

మొన్నటి ఎన్నికల్లో విజయనగరం జిల్లా ఎస్ కోట నియోజకవర్గ స్థానంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు వైసీపీ టికెట్ ఇవ్వొద్దని వైసీపీ ఎమ్మెల్సీ రఘురాజు వైసీపీ అధినేత జగన్‌ను కోరారు. అధిష్టానం శ్రీనివాస్ కు టికెట్ ఇవ్వడంతో మనస్తాపానికి గురైన రఘురాజు, తన కుటుంబసభ్యులు, అనుచరులతో కలిసి టీడీపీకి అనుకూలంగా పని చేసినట్లు వైసీపీ నేతలు మండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మోషేన్ రాజు రఘురాజుపై అనర్హత వేటు వేశారు. దీనిపై రఘురాజు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పుతో... విజయనగరం స్థానిక సంస్థల ఉప ఎన్నిక నిర్వహించాల్సిన అవసరం లేకుండాపోయింది. కాగా, ఈ ఉప ఎన్నిక కోసం వైసీపీ తన అభ్యర్థిగా ఇప్పటికే శంబంగి చిన అప్పలనాయుడిని ప్రకటించింది. కానీ ఉప ఎన్నిక రద్దుతో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టయింది.



షణ్ముఖ వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

ప్రకాశం


## సోషల్ మీడియా సైకోలకు పెద్దల సభలో వైసిపి సభ్యుల మద్దతు సిగ్గు చేటు

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



4

### ఆహ్లాదకరమైన వాతావరణంలో

# కలలను సాకారం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)

ఆహ్లాదకరమైన వాతావరణంలో పెరిగి తమ కలలను సాకారం చేసుకునే స్వేచ్ఛను ప్రతి బిడ్డకూ కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాల ప్రజలపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తన మానసపుత్రిక అయిన "బంగారు బాల్యం" కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు జిల్లావ్యాప్తంగా నిర్వహించే "బంగారు బాలోత్సవాల"ను గురువారం ప్రకాశం భవనంలో ఆమె ప్రారంభించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె శ్యామ్ బాబు, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ వి రామాంజనేయులు, డిఆర్ఓ బి చినఓబులేసు, ఐసిడిఎస్ పిడి మాధురిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బాలల స్వేచ్ఛకు ప్రతీకగా చిన్నారులచేత బెలూన్లను వీరు గాలిలోకి ఎగురవేయించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, బాలల హక్కుల పరిరక్షణ కోసం తమవంతు బాధ్యత నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికులు లేని, బాల్య వివాహ రహిత, అక్షర చైతన్య, ఆరోగ్య ప్రదమైన ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఇందులో భాగంగా 18 ఏళ్లలోపు బాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. సంతోష, ఆరోగ్య, సురక్షితమైన బాల్యాన్ని వారికి అందించడం కోసం వివిధ శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను నియమించామని చెప్పారు. సంతోషకరమైన బాల్యానికి దూరమయ్యే బాలలను గుర్తించి వారికి మంచి భవిష్యత్తు కల్పించేలా ప్రతి బిడ్డ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ దిశగా అంగన్వాడీలు, పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. బాలలకు సంబంధించిన అన్ని పథకాలను సమన్వయం చేస్తూ మెరుగైన ప్రయోజనాలను (తరువాయి 4లో...)

# కంటి వెలుగులేవీ..?

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 14)

నిరుపేదలకు కంటి వెలుగులు అందించే ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల సేవలు కొన్ని రోజులుగా నిలిచిపోయాయి. ఈనెల 4వ తేదీతో అపోలో సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం ముగిసింది. ఒప్పందాన్ని పునరుద్ధరించకపోవడంతో కంటి పరీక్షలు ఆపేశారు. 17వ తేదీ వరకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. క్రమంగా కేంద్రాల్లోని వైద్య పరికరాలు, సామగ్రిని తరలిస్తున్నారు. ఆప్తమాలజిస్టు సేవలు కూడా అందుబాటులో లేవు.

**2018లో ప్రారంభం..** పేద, మధ్యతరగతి వర్గాలకు కంటి వైద్య సేవల్ని చేరువ చేయాలనే మంచి ఉద్దేశంతోనే గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018 ఫిబ్రవరిలో ప్రభుత్వం, అపోలో సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాలను ఏర్పాటు చేశారు. యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఈ–ఐ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో విజన్ అసిస్టెంట్ లేదా ఆప్తాల్మిక్ అసిస్టెంట్, ఎక్విప్మెంట్ అసిస్టెంట్లను నియమించారు. వీరిని సమన్వయం చేసేలా జిల్లా స్థాయి పర్యవేక్షకుడిని నియమించారు. ప్రతి కేంద్రంలో కంటి పరీక్షలకు సంబంధించి పరికరాలు, కంప్యూటర్ టేబుల్, బీరువా, కుర్చీలు ఏర్పాటు చేశారు. రోజూ పరీక్షలు చేసి ఆన్లైన్లో వివరాలు నమోదు చేశారు.

**కంటి పరీక్షలు నిర్వహిస్తూ..** ఈ–ఐ కేంద్రాల్లో గల పరికరాలతో కంటి శుక్లాలకు పరీక్షలు నిర్వహించేవారు. ప్రస్తుతం ఉన్న సమస్యలే కాకుండా రానున్న కాలంలో ఎదురవడానికి అవకాశం ఉన్న సమస్యలను కూడా ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు. ఆధార్ నెంబర్ నమోదు చేసుకొని పరీక్ష నిర్వహించి వివరాలు ఆన్లైన్లో పొందు పరిచేవారు. గుత్తేదారు సంస్థ అపోలో చైన్నె ఆసుపత్రి వర్గాలు ఆ వివరాలను పరిశీలించి తగున సూచనలు చేస్తూ వెంటనే సమాచార ఇచ్చేవారు. దీంతో కార్పొరేట్ పద్దతిలో నేత్ర పరీక్షలు, చికిత్స చేయడం వల్ల ఎంతో మందికి ఈ–ఐ కేంద్రంపై నమ్మకం కలిగింది. శస్త్ర చికిత్సలు చేయించుకోవాలన్నా ఇక్కడి ఆప్తమాలజిస్టు సూచనల మేరకు జిల్లా ఆసుపత్రిలో నిర్వహించే వారు. రోజూ 20 నుంచి 30 దాకా రోగులు వచ్చేవారు.గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం ఇక్కడికి వచ్చి పరీక్షలు చేయించుకునే వారు. కళ్లజోళ్లు కావాల్సిన వారు కావాల్సిన మోడల్ ఎంపిక చేసుకునే వెసులుబాటు కూడా ఉండేది. ప్రస్తుతం అలాంటి సేవలు నిలిచిపోయాయి. అలవాటు ప్రకారం నేత్ర పరీక్ష కోసం వచ్చిన వారు నిరాశగా వెనుదిరుగుతున్నారు.

### ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల్లో నిలిచిన పరీక్షలు ఇబ్బందులు పడుతున్న పేదలు



**రెండు వారాల్లో కళ్లద్దాలు..** అన్ని రకాల పరీక్షలు చేసిన అవసరమైన వారికి రెండు వారాల్లోపే కళ్లద్దాలు అందించేవారు. బయట అదే కళ్ల జోడు పొందాలంటే రూ.1500 నుంచి రూ.2,500 వరకు వెచ్చించాల్సిన పరిస్థితి. దీంతో ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాలకు గ్రామీణుల నుంచి ఆదరణ పెరిగింది. కళ్లలో పొరలు, శుక్లాల సమస్యలు ఉన్న వారిని గుర్తించి మార్కాపురం జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించారు. ఒప్పంద గడువు పొడిగించకపోవడంతో ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల్లో ఏడేళ్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు జీవనోపాధి 4

### డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు

# పంటలకు మద్దతు ధర ఇవ్వాల్సిందే

పంట మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాల్సిందే

26న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసు

మహాధర్నాను జయప్రదం చేయండి

మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా

రాష్ట్ర అధ్యక్షులు వడ్డే శోభనాదీశ్వరరావు పిలుపు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)

దేశంలో అన్నదాతలు పండిస్తున్న పంటలకు డాక్టర్ స్వామి రైతుసిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50% కలిపి చట్టబద్ధ ఎంఎస్‌పి ప్రకటించాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శోభనాదీశ్వర రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కాలంలో దేశంలోని రైతాంగం రైతులు పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు దర ప్రకటించాలని అనేక రూపాలలో (తరువాయి 4లో...)

# పుస్తకాలను చదవడం ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)




పుస్తకాలను చదవడం ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయని, ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తకాల ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయని చెప్పారు. ఈ జ్ఞానం సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కోరారు. ఎందరో మహానుభావులు గ్రంథాలయాల్లోని పుస్తకాలను అధ్యయనం చేసి, ఉన్నత స్థానానికి చేరుకున్నారని, మహోన్నత పదవులను సంపాదించారని చెప్పారు. పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ గ్రంథాలయంలో సుమారు 6 లక్షల పైగా పుస్తకాలు అందుబాటులో వున్నాయని, పుస్తకాలు అందుబాటులో లేనివారు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పుస్తకాలు చదివే అలవాటును ఆసక్తిని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మంచి పుస్తకం మంచి స్నేహితుడుతో సమానమన్నారు. గతంలో న్యూస్ పేపర్ చదవాలన్నా గ్రంథాలయాలకు వెళ్ళే వారని, నేడు గ్రంథాలయాలకు వచ్చే వారి సంఖ్య తగ్గిపోతున్నదన్నారు. పుస్తక పఠన చాలా ముఖ్యమన్నారు. ఏదైనా అంశాన్ని లోతుగా సవివరంగా తెలుసుకోవాలంటే పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి దశ నుండే పుస్తకాలను చదివే అలవాటును అలవార్చుకోవాలన్నారు. (తరువాయి 4లో...)

# డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు పంటలకు మద్దతు ధర ఇవ్వాల్సిందే





ఉద్యమాలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. దాదాపు ఏడాది 14 రోజులపాటు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో లక్షలాది మంది రైతులు మహా పోరాటాన్ని నిర్వహించారన్నారు. అంతర్జాతీయంగా వైజాగ్ ఉద్యమానికి వస్తున్న మద్దతును తట్టుకోలేక, ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే మూడు నల్ల వ్యవసాయ చట్టాలను భేషరతుగా వెనక్కి తీసుకోవడమే కాకుండా, దేశ రైతులకు క్షమాపణలు చెప్పారన్నారు. ఎన్నికల అనంతరం ప్రధాని మోడీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారు అన్నారు. తిరిగి వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టే దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. బడ్జెట్లో ఎరువులు, పురుగు మందులు, ఆహార సబ్సిడీ, ఉపాధి హామీకి నిధులు కేటాయింపు లలో భారీ కోతలు విధించారు అన్నారు. దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్న పట్టించుకోవటం లేదన్నారు. ఇంకెంతకాలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతాంగం పోరాటాలు చేయాలో చెప్పాలని అన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో పెద్ద ఎత్తున రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పట్టణ పేదలు, కార్మికులు, మహిళలు, ప్రజా సంఘాలు యావన్మంది సమీకృతమై అత్యంత న్యాయమైన రైతాంగ జిమెయిల్ లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయాలు వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద కూడా నిర్వహించే మహా ధర్నా కార్యక్రమం లో జిల్లాలోని రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పట్టణ పేదలు, కార్మికులు, మహిళలు, ప్రజా సంఘాలు బాధ్యతలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుందూరి రంగారావు మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది ప్రజల సంపద మూడు శాతమే అన్నారు. జాతీయ ఆదాయంలో ఇది కేవలం 13 శాతమే అన్నారు. అయితే ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్ను 64% అన్నారు. 24, 25 మంది గా ఉన్న కార్పొరేట్ శక్తుల ఆదాయం మాత్రం 67% గా ఉందన్నారు. వీరు కడుతున్న జీఎస్టీ పన్ను మూడు శాతమే అన్నారు.రాజ్యాంగ ప్రాథమిక ఆదేశిక సూత్రాలలో పేర్కొన్న విధంగా ఉన్నత వర్గాల నుండి పన్నులు రాబట్టి సాధారణ ప్రజానీకానికి నాణ్యమైన విద్య, వైద్యం అందజేయటమే రాజ్యాంగ లక్ష్యం అన్నారు. దీనికి మోడీ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చి పేద ప్రజల పొట్ట కొట్టి సంపన్నులకు దోచిపెడుతుందన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బరితెగించి, అడ్డగోలుగా దేశ సంపదను కొల్లగొట్టి సంపన్న వర్గాలకు దూచిపెడుతుంది అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే ప్రభుత్వాల మెడలు ఉంచి దేశంలోని రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర పొందవచ్చని అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో రైతుల ఆత్మహత్యలు నివారణకై కేరళ రాష్ట్రం అమలు చేస్తున్న రైతు రుణ ఉపశమన చట్టంలో పార్లమెంటులో ఆమోదించి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలన్నారు. నల్లమడ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ రైతులు, పేదల పాలిట ఉదితాడుగా ఉన్న విజిట్ పిల్లలను ఉపసంహరించుకోవాలని, గృహ వినియోగదారులకు, చిన్న వ్యాపారులకు, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రభుత్వం ప్రతిష్టమైన ప్రణాళికలు తయారు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు తగు విధంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలన్నారు. నిర్బంధ భూ సేకరణ చట్టం విరమించాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించాలన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పాల డైరీ ని అమూల్ కబంధహస్తాల నుండి బయటకు తేవాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్నట్లు లీటర్ కు రూ. 5 సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఏఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి ఎం ఎస్ సాయి మాట్లాడుతూ వెనుకబడిన ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్నారు. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్ మాట్లాడుతూ మహాధర్నా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి కార్మికులు , రైతులు వందలాదిగా తరలించి జయప్రదం చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరిటాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 200 కు పెంచి, రోజు వేతనం రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోదూరి నాంచార్లు మాట్లాడుతూ ఒప్పుకోటానికి భూములను కార్పొరేట్ శక్తులకు ధారతత్వం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. అలాగే తీర ప్రాంత ప్రజల సహకార సంఘాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజలకు అవసరమైన పనుల గురించి ప్రభుత్వానికి గట్టిగా చెప్పి వినిపించాల్సిన బాధ్యత ప్రజల మీద ఉండగా, నిజమే చెప్పింది విని అమలు చేసేందుకు పాలకులు కృషి చేసినప్పుడే ప్రజాస్వామ్యం వెల్లివిస్తుందన్నారు. విప్లవరైతు సంఘం జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ సాగర్ జలాలతో రామతీర్థం రిజర్వాయర్ నింపి ఒక టీ ఎం సి నీటిని ముసికి వదిలి, ముసి పరివాహక ప్రాంతంలో ఉన్న కొండపి, చీమకుర్తి, మర్రిపూడి, పొదిలి, టంగుటూరు మండలాలలోని ప్రజానీకానికి తాగునీరు, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడుతూ కౌలు రైతుల చట్టంలో భూ యజమాని సంతకం ఉండాలన్న నిబంధనను తొలగించాలన్నారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పద్మ మాట్లాడుతూ మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి మాట్లాడుతూ పనిచేసే ప్రాంతాలలో మహిళలకు ప్రత్యేకంగా అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జుజ్జురి జయంతి బాబు, పెంట్యాల హనుమంతరావు, నాంచార్లు, ఎస్డి సర్దార్, ఉబ్బా కోటేశ్వరరావు, ఉబ్బా ఆదిలక్ష్మి, శ్రీరామ్ శ్రీనివాసరావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ నాయకులు మండవ శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ రైతు,రైతుకూలీ, కార్మిక ఉద్యమానికి సాంస్కృతికపరంగా కళాకారులను కదిలించి,ప్రజలు చైతన్యవంతం చేసి 26వ తేదీ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు తమ శాయి శక్తులుగా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# ఆహ్లాదకరమైన వాతావరణంలో కలలను సాకారం చేసుకోవాలి






అందించేలా జిల్లా యంత్రాంగం చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి బాలలను తమ స్వంత బిడ్డలుగా భావించి సమాజంలోని అన్ని వర్గాల వారు తమ వంతు బాధ్యత నిర్వహించాలని కలెక్టర్ కోరారు. బాల్య వివాహాలు చేసుకోబోమని, తమ దృష్టికి వచ్చిన వాటిని జరుగనివ్వబోమని ప్రతి ఒక్కరూ సంకల్పం పూనాలని ఆమె పిలుపునిచ్చారు.

**మూడో తరగతిలోనే ఐ.ఏ.ఎస్ :** భవిష్యత్తులో ఏస్థాయిలో ఉండాలో చిన్నప్పుడే బాలల్లో ఆశ కలిగించి అందుకు అవసరమైన సహాయం అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనా, టీచర్ల పైనా ఉందని కలెక్టర్ చెప్పారు. తాను మూడో తరగతిలో ఉన్నప్పుడు తమ పాఠశాలలో జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకలలో "పెద్దయ్యాక ఏమవుతావు?" అని విద్యార్థులందరినీ టీచర్లు అడిగినప్పుడు "ఐ.ఏ.ఎస్. అవుతాను" అని తాను సమాధానం చెప్పినట్లు కలెక్టర్ చెప్పారు. అప్పటి నుంచే ఆ దిశగా ఆలోచించడం ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. తన తల్లిదండ్రులు, టీచర్లు సహకారం అందించి వెన్నుదన్నుగా నిలిచినట్లు చెప్పారు. సంకల్పబలంతో దేనినైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి బిడ్డకీ ఈ విధమైన మద్దతు, సహాయ సహకారాలు మనందరమూ అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.మేయర్ మాట్లాడుతూ ప్రతి ఆడబిడ్డను కనీసం 18 ఏళ్లు పూర్తయ్యేవరకైనా చదివించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. కేవలం జీవించడం మాత్రమే కాదని, బాలలు గౌరవప్రదంగా జీవించే హక్కును కూడా మనందరం నెరవేర్చాల్సి ఉంటుందని అన్నారు. బాల కార్మికులుగా మారకుండా, బాల్య వివాహాలు చేయకుండా ప్రతి బిడ్డనూ మన బిడ్డే అనే ధోరణితో చూసుకోవాలని అన్నారు. శ్యాంబాబు మాట్లాడుతూ బాలల హక్కుల కోసం ఉన్న చట్టాలపై సమాజంలోని అన్ని వర్గాలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ దిశగా న్యాయసేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను ఆయన వివరించారు. జిల్లావ్యాప్తంగా వివిధ కోర్టులలో ఉన్న ప్యానల్ అడ్వొకేట్స్, పారా లీగల్ వాలంటీర్ల సేవలను కూడా వినియోగించుకోవచ్చని చెప్పారు. ఏదైనా సహాయం అవసరమైతే 15100 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయవచ్చని అన్నారు. సి.డబ్ల్యు.సి. చైర్పర్సన్ మాట్లాడుతూ బాల్యం బంగారుమయం అయ్యేలా, బాలలు సర్వతోముఖాభివృద్ధి సాధించేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ బాలల సంక్షేమం కోసం వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు మరింత సమన్వయంతో పనిచేయాలని అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమానికి సంబంధించి జిల్లావ్యాప్తంగా అవగాహన కల్పించే పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాల కార్మికులుగా ఉన్న తాము విముక్తి పొంది చదువుకుంటూ రాష్ట్ర స్థాయిలో వివిధ పోటీలలో చూపిన ప్రతిభను విద్యార్థులు ఈ సందర్భంగా వివరించగా, వారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, డిప్యూటీ డి.ఈ.ఓ. సామా సుబ్బారావు, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, డి.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, బి.సి. సంక్షేమ అధికారి అంజల, మైనార్టీ సంక్షేమ అధికారి నారాయణ, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, డి.సి.పి.ఓ. దినేష్ కుమార్, సార్డ్స్, రిలయన్స్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సునీల్ కుమార్, బాబూరావు, దళిత బహుజన రీసోర్స్ సెంటర్ తరఫున కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలను చదవడం ద్వారా గొప్ప జ్ఞానాన్ని ప్రసాదిస్తాయి



భావితరాలకు గ్రంధాలయాల ఆవశ్యకతను తెలియచేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. రిటైర్డ్ డిప్యుటీ కలెక్టర్ పేరయ్య, సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకులు లక్ష్మా నాయక్ తదితరులు మాట్లాడుతూ పుస్తకాలను చదవడం ద్వారా మంచి చెడుల విచక్షణ కలుగుతుందన్నారు. ప్రతీ ఏటా వారోత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రంథాలయాల ప్రాధాన్యత అందిరికీ తెలుస్తోందని అన్నారు. వివిధ రకాల పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా ఎన్నో సామాజిక అంశాలపట్ల అవగాహన కలుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ నేటి నుండి 20వ తేదీ వరకు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వారం రోజుల పాటు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా జరుపుకోనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా సైకోలకు పెద్దల సభలో వైసిపి సభ్యుల మద్దతు సిగ్గు చేటు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 14)


సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్య పదజాలంతో సందేశాలు పంపుతూ బాధిత కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేసిన వారికి మద్దతుగా మాట్లాడటానికే వైసిపి సభ్యులు పెద్దల సభ(మండలి)కు రావడం సిగ్గు చేటని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గురువారం మండలిలో గౌరవ సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ వైసిపి సోషల్ మీడియా సైకోల వ్యవహార శైలిని తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని అవమానిస్తుంటే అప్పటి సభలో సీఎం హోదాలో ఉన్న జగన్, మిగిలిన వైసీపీ సభ్యులు వెకిలి నవ్వులు నవ్వారని గుర్తు చేశారు. డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనిత కుటుంబ సభ్యులతో పాటు జగన్ చెల్లిని కూడా సభ్య సమాజం తలించుకునేలా సోషియా మీడియాలో వేధించారని తెలిపారు. అటువంటి సోషల్ మీడియా సైకోలకు మద్దతుగా పెద్దల సభకు వచ్చిన వైసిపి సభ్యులు నిందితులకు మద్దతుగా మండలి కార్యక్రమాలకు అంతరాయం కలిగించేలా పెద్దల సభ పోడియాన్ని చుట్టు ముట్టడం దుర్మార్గపు చర్యగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభివర్ణించారు. ప్రజలకు ఉపయోగకరమైన ప్రశ్నలు సంధిస్తున్న సమయంలో ఎంతో విలువైన పెద్దల సభా సమయాన్ని వృధా చేయడాన్ని ఆయన ఆక్షేపించారు. సమాజం తల దించుకునే విధంగా ప్రవర్తిస్తున్న వైసిపి సభ్యుల చర్యలు బాధాకరం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కంటి వెలుగులేవీ..?

కోల్పోయి ఇబ్బంది పడుతున్నారు. మళ్లీ తమ సేవల్ని కొనసాగిస్తారనే ఆశ వారిలో ఉంది.

**కంటి పరీక్షలు నిర్వహించాలి**

**వెంకటయ్య, యర్రగొండపాలెం :** ఎప్పటిలాగే ముఖ్యమంత్రి ఈ–ఐ కేంద్రాల్లో కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేయాలి. ఈ–ఐ కేంద్రాల్లో ఎందరో పేదలు కంటి పరీక్షలు నిర్వహించుకొని ఉచితంగా కళ్లద్దాలు పొందుతున్నారు. వీటిని నిలిపివేయడంతో పేదలకు భారంగా మారనుంది.



# ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలి

## సూచనలు చేసిన మంత్రి నారాయణ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంచుకునేందుకు రాష్ట్ర మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు. ఇంటర్ తరగతుల నిర్వహణ ఎలా ఉండాలి, విద్యార్థులను ఎలా చదివించాలి, సబ్జెక్టుల వారీగా తీసుకోవలసిన ప్రాధాన్యత అంశాలపై సూచనలు జారీ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృతికా



శుక్లా వినతి మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు గురువారం జరిగిన వర్క్ షాప్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా నారాయణ గ్రూప్ నుంచి సహకారం అందిస్తామని వెల్లడించారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్లో ర్యాంకులు సాధించేలా అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. విజయవాడలో నిర్వహించిన వర్క్ షాప్కు హాజరైన ఇంటర్ బోర్డు కమిషనర్ ఆర్జెడీలు, ఆర్ఐవోలు, ప్రిన్సిపాల్స్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముత్యాల బాల మురళీకృష్ణ బాబు మృతికి సంతాపం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)

నెల్లూరు 50వ డివిజన్కు చెందిన వైసిపి నాయకులు ముత్యాల బాలమురళీకృష్ణ బాబు మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి తన ప్రగాడ సంతాపం తెలియజేశారు. బాల మురళి కృష్ణ బాబు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని ఆయన ప్రార్థించారు.

# ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కి మరో కీలక బాధ్యతలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)

సోషల్ మీడియాలో వాస్తవాలు తెలియచేసే క్రమంలో ప్రజల కోసం పోరాడుతున్న వైస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధులు పెట్టిన పోస్టులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారందరికీ అండగా నిలిచేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీకి ఇద్దరిని తీసుకోవడం జరిగింది. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మరో సభ్యునిగా కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి నియమించడం జరిగింది. దీనికి సంబంధించి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు జిల్లాలో ఎక్కడైనా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారికి పార్టీ తరఫున పూర్తిగా అండగా నిలబడుతామని తెలియజేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం దీనికి సంబంధించిన పూర్తి కార్యచరణ రూపొందిస్తామన్నారు.

# మంత్రి కందుల దుర్గేష్ ను సత్కరించిన కిషోర్ గునుకుల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, కోర్ కమిటీ సభ్యులు గునుకుల కిషోర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గునుకుల మంత్రిని శాలువాలు కప్పి అరుదైనా మొక్కలను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో పర్యాటక శాఖ తదితర అంశాలపై వారిరువురు చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, ప్రశాంత్ గౌడ్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 14)**

మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం పొదిలిలోని స్థానిక సౌత్ స్కూల్ నందు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మొదటగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి పలువురు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించిన తదుపరి విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కార్యదర్శి కె యల్లమందారెడ్డి, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి అశోక్ బండి, డైరెక్టర్‌లు శ్రావణి వెంకటేశ్వర్లు, తానికొండ వెంకట్రావు, కిరణ్మయి, డాక్టర్ మణి, జి శ్రీను, బాజీ కరిముల్లా, మేడా నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరి కొందరు మానవత సభ్యులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)**

సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటనలో మాట్లాడారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తుల పై, సంస్థల పై గాని హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలాగా కుల, మత, రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదని ఆయన హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 14)**

మండలంలోని మండల ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల అవగాహన సదస్సును గురువారం ఎంపీడీవో జాన్ సుందరం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవసరమైనటువంటి పనులు గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో నీటి, డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్య ఏమైనా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి రాజు, మండల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవనికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, ఉడుముల శ్రీనివాసులరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 14)**

పట్టణంలోని చిన్న బస్టాండ్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సానికొమ్ము పిచ్చిరెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డిలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణస్వామి వ్రతాన్ని చూసి స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని సచీదేవి, నగరంలోని వైసీపీ, టీడీపీ కూటమి పార్టీ నేతలు, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారు.

# పుస్తక విలువలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)**

నేటి సోషల్ మీడియా యుగంలో పుస్తక విలువలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు అన్నారు. గురువారం ఉదయం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా ప్రారంభం కాగా, స్థానిక రేబాలవారివీధిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఇవో బాలాజీరావు మాట్లాడుతూ నేటి డిజిటల్ ప్రపంచంలో మునిగిపోయిన మన పిల్లలకు సమాజంలో ఎలా జీవించాలో నేర్పించే గ్రంథాలయాలను పరిచయం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులందరూ ప్రతిరోజూ కొంత సమయం పుస్తకాల పఠనం కోసం కేటాయించాలని సూచించారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్, భగత్‌సింగ్ వంటి ఎందరో మహనీయులు గ్రంథాలయాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రహదారులు భవనములశాఖ ఎస్‌ఈ గంగాధర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. ప్రతిఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సమాజంలో ఎలా జీవించాలో నేర్పించేవి గ్రంథాలయాలన్నారు. జిల్లా కలెక్టరు గారి ఆదేశాలతో సుమారు వందేళ్లకు పైగా చరిత్ర గల ఈ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆధునీకరించేందుకు, నూతన భవనాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా సమాచారపౌర సంబంధాలశాఖ అధికారి కె సదారావు మాట్లాడుతూ విద్యార్థులను గ్రంథాలయాల వైపు నడిపించాలని సూచించారు. గతంలో అన్ని పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆటస్థలాలు గ్రంథాలయాలు ఉండేవని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. విద్యార్థులలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయ ఏర్పాటుకు రూపకల్పన చేసిన మహనీయుడు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు అని గుర్తుచేశారు. మన జాతి సంపద గ్రంథాలయాలని, గ్రంథాలయ పూర్వవైభవానికి మరో గ్రంథాలయ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ప్రాచీన నాగరికత, వారసత్వాన్ని తెలిపే విజ్ఞాన బాంఢాగారాలు గ్రంథాలయాలన్నారు. నేటి డిజిటల్ ప్రవాహంలో కొట్టుకుపోతున్న విద్యార్థులకు మానవ విలువలు నేర్పించడం, పూర్ణ వికాసవంతులుగా మార్చేందుకు గ్రంథాలయాలు అత్యంత అవసరమన్నారు. అక్షరం అంటే ఆత్మీయత, తన్మయత్వం అని, అమ్మలాంటి అక్షరాన్ని తమ పిల్లలచేత స్పృశించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై వుందన్నారు. ఎన్నో చారిత్రాత్మక విషయాలు, ఎందరో మహనీయుల జీవితచరిత్రలు తెలుసుకోవడం స్ఫూర్తివంతమైన జీవనవిధానాన్ని గ్రంథాలయాలు నేర్పుతాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా మాట్లాడుతూ నేటితరం విద్యార్థులందరూ పుస్తకాలకు పునరంకితం కావాలన్నారు. మన చరిత్రకు వారధి గ్రంథాలయాలు అని, అలాంటి గ్రంథాలయాలను కాపాడుకోవాలని, మనజాతి భద్రపరచుకోవాల్సిన విలువైన సంపద గ్రంథాలయాలు అని గ్రంథాలయాల ఔన్యత్యాన్ని ఆయన వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులందరూ పిల్లలను గ్రంథాలయాలను సందర్శించి పుస్తకాలను పఠించేలా ఉత్తమ విలువలు గల పౌరులుగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. వారంరోజులపాటు జరిగే ఈ వారోత్సవాల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తొలుత ముఖ్యఅతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ తొలిప్రధాని దివంగత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి అతిథులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారులకు, అతిథులకు మహాత్మాగాంధీ సత్యశోధన, ఆత్మకథ పుస్తకాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ రామకృష్ణ, ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాస్, విశ్రాంత గ్రంథాలయ ఉద్యోగులు, పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావుకు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 14)**

గురువారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పొదిలి పట్టణంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ అనురాధ అధ్యక్షతన జరిగిన బాలల దినోత్సవం వేడుకలలో పొదిలి యూనిట్ గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు కోటేశ్వరి దంపతులు పాల్గొని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు సొంత నిధులతో స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ ఎంతో ఉన్నత పదవులలో కొనసాగుతున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భారత దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ, ఎంతోమంది ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో చదువు కొని ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తారని కనుక విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నా వంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. తదుపరి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అనురాధ మాట్లాడుతూ చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు కోటేశ్వరి దంపతులు, మా పాఠశాలలకు వచ్చి విద్యార్థులకు సొంత నిధులతో స్వీట్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అనురాధ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రబి వేరుశనగ రైతులకు జీవన ఎరువుల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)**


మండల పరిధిలోని అలాగాయపాలెం, టెంకాయచెట్లపాలెం, బట్టిసోమయ్య పాలెం గ్రామాలలో గురువారం కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డాక్టర్ జి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో రబి వేరుశనగలో సామూహిక ప్రథమశ్రేణి ప్రదర్శన క్షేత్రాలను అమలు పరచడం జరిగింది. జాతీయ ఆహార భద్రతా మిషన్ లో భాగంగా వేరుశనగలో ఖర్చు తగ్గించి అధిక దిగుబడి సాధించడానికి సమగ్ర పోషకాల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ ద్వారా చీడపీడల యాజమాన్యం, నేలద్వారా సంక్రమించే మొదలుకుళ్ళు, వేరుకుళ్ళు, ఎండుతెగులు, నులిపురుగుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులకు ఈ పథకం క్రింద నులిపురుగుల నివారణకు పిసిలోమైసిస్ జీవ పురుగు నాశినిని, రైజోబీయం, పి.ఎస్.బి., కె.ఎస్.బి.జీవన ఎరువులను, ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ అనే జీవ శిలీంధ్ర నాశినులను రైతులకు ఉచితంగా అందివ్వడం జరిగింది. నులిపురుగు సమస్య నివారణకు రైతులు అంతర పంటగా బంతిని నాటుకొని, ఎకరాకు 200 కిలోల వేపచక్క, 2 లీటర్ల పీసిలోమిసిస్ అనే జీవపురుగు నాశిని 100 కిలోల పేడ ఎరువులో కలిపి ఆఖరు దుక్కిలో చాలుకోవాలని తెలిపారు. అలాగే శిలీంద్రం ద్వారా ఆశించి నష్ట పరిచే ఎండుతెగులు, మొదలుకుళ్ళు, కాండంకుళ్ళు, వేరుకుళ్ళు తెగుళ్లు రాకుండా ట్రైకోడర్మా విరిడే, సూడోమోనాస్ వంటి జీవశిలీంధ్ర నాశినులను 2 కిలోల చొప్పున 100 కిలోల మగ్గిన పేడఎరువు మరియు 20 కిలోల వేపచక్క కలిపి నీడలో 15 రోజులు మగ్గబెట్టి తేమ వున్నపుడు ఒక ఎకరా పొలంలో చల్లుకోవాలని సూచించారు. విత్తే ముందు కిలో విత్తనానికి 2 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 600% మందును 4 మి.లీ. నీటిలో కలుపుకొని విత్తనాలకు పట్టించి తర్వాత 1గ్రాము టేబుకొనజోల్ తో విత్తనశుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఎకరాకు 20 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 35 కిలోల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులను విత్తేముందు వేసుకోవాలని తెలిపారు. విత్తిన 48 గంటల లోపల కలుపునివారణకు వేలార్ 32 అనే కలుపు మందును ఎకరాకు 1.0 లీటరు పిచికారిచేసుకోవాలని తెలిపారు. ఎకరాకు 10 కిలోల జింక్ సెల్ఫేట్ కూడా వేసుకోవాలని తెలిపారు. చివరగా రైతు శాస్త్రవేత్తల ముఖాముఖీ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు వంశీ, ప్రకృతి వ్యవసాయ శిక్షకులు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర వ్యాపార అభివృద్ధి లక్ష్యమే ఓఎస్ఎఫ్ లక్ష్యం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 14)**

ప్రతి ఒక్కరూ సుస్థిర వ్యాపారాభివృద్ధి సాధించడమే ఓఎస్ఎఫ్ లక్ష్యం అని డిఆర్‌డిఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ టి వసుంధర అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయం నందు పొదిలి, కొనకనమిట్ల మండలాల పరిధిలోని ఓఎస్ఎఫ్ (వన్ స్టాఫ్ ఫెసిలిటీ) బిడిఎస్‌పిలు, బిటిసిలు, డిటిఈలకు శిక్షణ నిమిత్తం బిజినెస్ ప్లాన్ తయారు చేసే నిమిత్తం శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబంలో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయాలని, దానికి ప్రణాళికలు తయారు చేయాలని బ్యాంకులతో, సిఈఎఫ్ ఫండ్‌తో రుణాలు ఇచ్చి వ్యాపార అభివృద్ధి చేయాలని తద్వారా సుస్థిర వ్యాపార అభివృద్ధి జరిగే విధంగా చేయాలన్నదే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని, ఆదాయ అభివృద్ధి పెరగాలని తెలియజేశారు. ఎస్‌విఈపి బిపిఎం సుబ్బారావు మాట్లాడుతూ పొదిలి మండలంలో 150 డ్వాక్రా మహిళల యూనిట్లు, కొనకనమిట్ల మండలంలో 150 యూనిట్లు ఎంపిక చేసి వ్యాపార అభివృద్ధి చేయాలని తెలియజేశారు. ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ మాట్లాడుతూ లక్ష్యాలు సాధించడానికి సిబ్బంది అందరూ కష్టపడి పని చేయాలని రిజల్ట్ వచ్చే విధంగా చూడాలని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ నందు పొదిలి ఎపిఎం గోపాలకృష్ణ, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, లక్ష్మీరెడ్డి, యల్‌సీ నాగభూషణం, డిటీఈ కృష్ణారెడ్డి, పొదిలి మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిసా బేగం, కొనకనమిట్ల మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, అకౌంటెంట్ శ్రీదేవి, బిడిఎస్పీలు, బీటీసీలు, పాల్గొన్నారు.



## అక్రమ మద్యం స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 14)**

బెస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్లకుంట గ్రామం వద్ద బెల్ట్ షాపు పై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 31 మద్యం (క్వార్టర్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ సూచన మేరకు జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం విక్రయిస్తున్న వారి పై ప్రకాశం పోలీస్ లు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్లకుంట గ్రామం వద్ద బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించి 31 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.

# కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)

నగర పాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు గురువారం నగర పాలక సంస్థకి పనులు చేయుచున్న కాంట్రాక్టర్లతో తన ఛాంబర్ నందు మేయర్ గంగాడ సుజాత, ఎంఈ చంద్రయ్యతో కలిసి సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశం లో కాంట్రాక్టర్లు అందరు కూడా వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించే విధంగా చూడాలని కమీషనర్‌కి విన్నవించుకొన్నారు. అలానే చేసిన పనులకు ఈఎండిలు ఇప్పించాలి అని కోరారు. వీటికి స్పందించిన కమీషనర్ కాంట్రాక్టర్లకు రావలిసినటువంటి బిల్స్ ను త్వరలో అందరికి చెల్లిస్తాము అని తెలిపారు. ఈఎండిలు వెంటనే చెల్లించేవాటికి చర్యలు తీసుకోవాలి అని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మరియు అకౌంట్ డిపార్ట్మెంట్ వారికీ ఆదేశించారు. అలానే ఎంబుక్ లు రికార్డు చేయని ఆపరేటర్ లను హెచ్చరించాలి అని ఎంఈ కి ఆదేశాలు ఇచ్చారు. అలానే జెటిఓ సెక్షన్ వారికీ కూడా ఇక నుంచి నిర్దేశించిన గడువు లోపల వారిదగ్గర ఫైల్స్ ని వెంటనే ఫార్వర్డ్ చేసేలా చర్యలు చెప్పటాలి అని ఎంఈకి ఆదేశాలు ఇచ్చారు. 15వ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 3.60 కోట్లు, ఎన్‌సిఏపి ద్వారా 4 .10 కోట్లుతో నూతన పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు. అలానే కాంట్రాక్టర్లు ఓఎంసిలో కూర్చోటానికి ఎటువంటి సౌకర్యం లేదు అని, వారికీ ఎక్కడైనా స్థలం చూపించిన యెడల కాంట్రాక్టర్లందరూ కలిసి ఒక రూమ్ నిర్మించుకొంటము అని కోరగా, కమీషనర్ పరిశీలిస్తామన్నారు. సమావేశంలో కమీషనర్‌తో పాటు అకౌంట్ ఆఫీసర్ మౌలాలి, నగర పాలక సంస్థకు పనులు చేయుచున్న కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పెన్షన్ల అందజేత పై మాట్లాడిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

## గత ప్రభుత్వం అనర్హులకు పింఛన్లు అందించింది

## అర్హులను గుర్తించి పింఛన్లు అందించాలని వినతి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)



కోవూరు నియోజకవర్గంలో పింఛన్ల పై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులు కొందరికి పింఛన్లు వస్తున్నాయని, వాటిని పరిశీలించి అర్హులకు పింఛన్లు అందేలా చూడాలని కోరారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. గత ప్రభుత్వం చాలామంది అనర్హులకు పింఛన్లు మంజూరు చేసిందని, దాంతో అర్హులు తమ పింఛన్లు కోల్పోయారన్నారు. నిత్యం సచివాలయకు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, వాటిపై సచివాలయాల్లో స్పందన తక్కువగా ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. అర్హులైన వారికి పింఛన్లు మంజూరు అయ్యేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రశ్నలకు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక భద్రత కింద ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని సమాధానమిచ్చారు. అనర్హులకు పింఛన్లు అందించడంపై ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని, అనర్హులకు గుర్తించినట్లు చెప్పారు. తప్పకుండా అనర్హులకు పింఛన్లు తొలగించి అర్హులైన వారికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు.

# కేటీఆర్ స్కూల్లో నెహ్రూ జయంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 14)

స్థానిక కేటీఆర్ స్కూల్లో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి, కరస్పాండెంట్ సూరా రఘురామిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించే ముందుగా తిరుపతిరెడ్డి మహానేత మన భారత దేశ మొట్టమొదటి ప్రధాని అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి పిల్లల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని అన్నారు. అందుకు పిల్లలకు విలువలతో కూడిన విద్య, మంచి ఆరోగ్యం అవసరమని తెలియజేశారు. అలాగే ఆటపాటలతో ఆనందంగా బాల్యాన్ని గడపాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులందరూ నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతమైన వ్యక్తుల గా మారాలి అని సూచించారు. తదుపరి ఈ సందర్భంగా బాల బాలికలకు పాఠశాలలో వక్తృత్వం, రన్నింగ్ రేస్, క్రికెట్ వంటి తదితర ఆటల పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి తిరుపతి రెడ్డి గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి బాలబాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయేతర సిబ్బంది హాజరయ్యారు. చివరిగా బాలబాలికలకు స్వీట్స్ పంచారు.

# శ్రీగిరిలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలకు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు, వేద పండితులు, వైఖానస ఆగమ వేదశాస్త్ర ప్రవీణులు పరాంకుశం సీతా రామాచార్యులు బృందం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమంతో శుభ శ్రీకారం చుట్టారు. అగ్ని ప్రతిష్ఠ, కుంభ నివేదనం, ఉక్త హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేసారు. కార్తీక పౌర్ణమి ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# నేడే మహా కార్తీకదీపోత్సవ కార్యక్రమం

## 108 తెప్పలతో శివాకృతి కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 14)



నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియాజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, గణేష్ ఘాట్‌లో కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను గురువారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సింహపురి కార్తీకదీపోత్సవ సమితి సభ్యులు పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి కార్తీక దీపాలు చేతపట్టుకొని వేలాదిమంది మహిళలతో శోభాయాత్ర, 6 గంటలకు గంగాహారతి అనంతరం 108 తెప్పలతో శివాకృతి కార్యక్రమం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. దేశంలో ఉండే అనేక పుణ్యనదుల జలాలను డ్రోన్ల ద్వారా గణేష్ ఘాట్‌కు వచ్చే భక్తులకు సంప్రోక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. నెల్లూరు జిల్లా నలుమూలల నుంచి భక్తులు విచ్చేసి మహా కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. జిల్లాలో ఉండే ప్రముఖ దేవస్థానాల నుంచి వచ్చే ప్రసాదాలతో భక్తులకు వితరణ ఉంటుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, సింహపురి కార్తీక దీపోత్సవ సమితి నిర్వాహకులు పి సురేంద్రరెడ్డి, విజయ్ కుమార్, ముక్కాల వ్యాస ప్రసాద్, రఘురామ రాజు, కాకు మురళిరెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ పాలూరు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి పై మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 14)

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ను అవమానించేలా తీవ్ర వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళి పై మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి ఫిర్యాదు చేశారు. పోసాని కృష్ణ మురళి చేసిన వ్యాఖ్యలు నేపథ్యంలో కోట్లాది మంది భక్తులు మనోభావాలు దెబ్బతిన్నాయని కుర్రి శివారెడ్డి, వజ్రం నాయక్, పులుసు శివారెడ్డి, వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య , రాంబాబు, తోట వీరాంజి , పిన్నంశెట్టి కృష్ణ ఫిర్యాదు లో పేర్కొన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచర్ల రూరల్ పోలీసులు తెలిపారు.

# ప్రతి ఒక్కరు బాలలకి బంగారు భవిష్యత్తు ఇచ్చేలా కృషి చేయాలి

## ఎంపీడీవో వి వసంత నాయక్







(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 14)

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఆదేశాలతో నవంబరు 14న బాలల దినోత్సవం సందర్భంగా గురువారం పుల్లలచెరువు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వసంతరావు నాయక్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బడికి వెళ్లాల్సిన బాల్యం బందీగా మారుతోంది.రోడ్డుపై విసిరేసిన ఎంగిలి ఇస్తరాకుల్లా చిత్తుకాగితాలు ఏరుకుంటూ.. చితికిపోయిన బతుకులు ఈడ్చుకుంటూ మెతుకు కోసం జీవిత పోరాటం వీరి నిత్యకృత్యం. ఇటుకలు మోస్తూ.. ఇనుమును కరిగిస్తు.. రిక్షలాగుతూ.. బిక్షమెత్తుకుంటూ.. పంచర్ వేస్తూ.. పేపరు వేస్తూ.. పాలు, పల్లీలమ్ముతూ.. ఇంటి పనుల్లోనూ..కొన్ని కంపెనీల్లోనూ.. అలాగే పశువులు కాస్తూ.. కలుపులు తీస్తూ.. పాలిష్ చేస్తూ.. పెయింట్‌లు వేస్తూ.. బాల్యం చితికిపోతుంది.అన్నం లేక కొందరు.. ఆటలు తెలియక ఇంకొందరు. బాల్యం చితికి.. బాధ్యత తెలిసి ఇంకొందరు.. దుకాణాలు.. హోటళ్లు ఇలా.. ఎక్కడ చూసినా బలైపోతున్న బాల్యం కనిపిస్తోంది. సమాజంలో కొందరు బాధ్యత మరచిన పెద్దలు.. బాలల్ని బలిపశువులుగా వాడుకుంటున్నారు. బాలలు పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహిస్తూ అందరూ ఆలోచించి ఆసరా ఇస్తే బాల్యం బందీఖానా నుంచి విముక్తి కలుగుతుందని బడికి పంపించి బాలలకి బంగారు బాల్యాన్ని... బంగారు భవిష్యత్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీనివాసులు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ శామ్యూల్,ఎంపీటీసీలు,సర్పంచులు, కేజీబీవీ యస్ఓ లిల్లీ ప్రకాష్ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు - బడిలోనే బంగారు బాల్యం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 14)

మండలంలోని కంచర్లవారిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన బంగారు బాలోత్సవాలు ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా కనిగిరి మండల అభివృద్ధి అధికారి ఎన్.వి.ఎల్ హనుమంతరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం, నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.భారత దేశం తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం దాంతో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారని పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన నమ్మాడని అన్నారు. బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని బాలల హక్కులు, వారి సంక్షేమం మరియు వారి భవిష్యత్తు భద్రత గురించి ఆలోచించడానికి ఇదొక సందర్భం అని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. బంగారు బాల్యం, బంగారు బాలలోత్సవం పై అవగాహన కలిగించారు.కనిగిరి మండల విద్యాధికారులు డి వి సుబ్బారావు, నారాయణ రెడ్డి మాట్లాడుచూ మండలం లోని అన్ని పాఠశాలల లో ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. బంగారు బాలోత్సవ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయని అందరూ సహకరించి బంగారు బాల్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం బంగారు బాల్యం కొరకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు పార్వతి, సుమతి,మల్లేశ్వరి, ధనలక్ష్మి,కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ సలోమి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# నేటి బాలలే రేపటి దేశానికి నిజమైన శక్తి రూపాలు

## డాక్టర్ రామకోటయ్య







(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 14)

నేటి బాలలే రేపటి దేశానికి నిజమైన శక్తి రూపాలని ప్రతి ఒక్కరు పిల్లలకు ప్రేమ, గౌరవంతో పాటు సురక్షితమైన, సంతోషకరమైన భవిష్యత్తును నాణ్యమైన విద్యను అందించడంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల ది గురుతరమైన బాధ్యతని రోటరీ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ ఈఎస్ఐ వైద్యాధికారి కొండవీటి రామకోటయ్య తెలిపారు. బుధవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఓక్ బ్రిడ్జి స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నవంబర్ 14 వచ్చిందంటే బాలలకు పండుగే పిల్లలంటే మన దేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ కు ఎంతో ప్రేమ. అందుకే పిల్లలంతా ఆయనను చాచా అని ముద్దుగా పిలిచేవారు, ఆయనకు బాలలపై ఉన్న ప్రేమకు గుర్తుగా చాచా నెహ్రూ జన్మదినము సందర్భంగా నవంబర్ 14న బాల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రామకోటయ్య తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ కొమ్మారెడ్డి చలమారెడ్డి మాట్లాడుతూ బాలలకు ప్రేమ, సంరక్షణాన, నాణ్యమైన విలువలతో కూడిన ఒత్తిడి లేని విద్యను అందించటమే తమ విద్యాసంస్థ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కొండవీటి కృష్ణకుమారి, కోశాధికారి అన్నపురెడ్డి లక్ష్మి, రోటరీ సభ్యులు ఐవీ శ్రీనివాస్, తుమ్మల సత్య ప్రసాద్, ఓక్ బ్రిడ్జి స్కూల్ ప్రిన్సిపల్ షేక్ దరియా వలి, వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీలక్ష్మి, అకాడమీ డీన్ సిహెచ్ రాజేశ్వరి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు అనంతరం ఆట, పాటలు, వ్యాస, డిబేట్, నృత్య, ఫ్యాన్సీ డ్రెస్సెస్ తదితర పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అతిథులు బహుమతుల ప్రధానం చేశారు.



## గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత మొదటి ప్రధాని భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి బాలల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకుడు డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడా ఈ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్, హాట్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలియజేశారు.

## అంబరాన్నంటిన జాతీయ బాలల దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 14)

మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు జాతీయ బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా ప్రిన్సిపల్, డైరెక్టర్ కె రంగయ్య , ఏఓ కే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జన్మదినాన్ని పురస్కరించు కుని పాఠశాల నందు పాఠస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి పధానం చేసి పిల్లలందరిని అలరించారు. జాతీయ బాలల దినోత్సవాన్ని ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులు మరియు వారి చేతుల్లోనే దేశ భవిత ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్క విద్యార్థి వారి వారి లక్ష్యాలను ఏర్పర్చుకుని దేశానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని కే రంగయ్య విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని తగు సూచనలు చేశారు.

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు





(షణ్ముఖ వెలుగు కంభం నవంబర్ 14)

పట్టణంలోని ప్రభుత్వ బోర్డు స్కూల్లో పాఠశాల బాలబాలికల సమక్షంలో గురువారం భారత దేశం మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ (చాచా) పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ బంగారు బాల్యం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు నివాళులు అర్పించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ చెంచులక్ష్మి, అంగన్వాడి కార్యకర్త శారద , బోర్డు స్కూల్ ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి కార్యకర్తల బృందం, ఆయాలు, స్కూల్ సిబ్బంది, పాఠశాల బాలబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)

మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ నగర్ సెక్టార్ 4 అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త కె .కోటేశ్వరమ్మ, హెల్పర్ వి. మల్లేశ్వరమ్మ ,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)

ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 13 వరకు ప్రజా పోరు కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా గురువారం ఉలవపాడు, కరేడు, మన్నేటికోట గ్రామాలలోని దళిత,గిరిజన కాలనీలలో ఇంటింటికి కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుల దృష్టికి అనేక సమస్యలు వచ్చాయి. ఈ సమస్యలను అర్జీ రూపంలో తహసిల్దార్ ఆఫీస్ లోని సీనియర్ అసిస్టెంట్ సింహాద్రి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలైనా ప్రజా సమస్యలపై దృష్టి సారించలేదని పేర్కొన్నారు. ఉలవపాడు లోని అనేక సంఘాలలో గిరిజనులకు ఆధార్ కార్డులు లేవని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ తప్పనిసరి అయినందున గిరిజనులు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే గిరిజనులకు ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కరేడు ఇందిరానగర్ గిరిజన కాలనీ వాసులకు స్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కరేడు రామకృష్ణాపురం గిరిజనులకు పొలంవద్ద ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కరేడు ఉప్పరపాలెం, ఇందిరా నగర్ లో దళిత గిరిజనులకు వర్షం వస్తే రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయని, నడవడానికి వీలులేని స్థితి ఉన్నదని, తక్షణమే సైడ్ కాలువలు నిర్మించాలని కోరారు. కోటిరెడ్డి గుంట గిరిజనులకు వర్షం వస్తే ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయని, చిల్లా కాలువ ద్వారా బయటకు పంపాలని కోరారు. వరిగ చేను సంఘం సంఘంలో గిరిజనుల ఇండ్ల పై కరెంటు తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, సవరించాలని కోరారు.ఈ సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల దళిత, గిరిజనులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఉలవపాడు మండల కమిటీ నాయకులు ఎస్. డి గౌస్ బాషా, గంజి శ్రీను వాసులు, పొట్లూరి రవి, కత్తి తాతయ్య, మల్లవరపు వెంకటేశ్వర్లు, పి శ్రీను, రామయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ కే మీరాసా, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలుర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 14)

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపూరం నందు బాలల దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం డివిజన్ ఉప విద్యాధికారి శామ్యూల్ జార్జ్, మార్కాపూర్ మండల తాసిల్దార్ చిరంజీవి, ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చందలూరి శ్రీధర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు టి.యన్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్ ఉప విద్యాధికారి సామ్యూల్ జార్జ్ మాట్లాడుతూ బాల్యం ఎంతో అమూల్యమైనదని దానిని వీలైనంత గా ఆస్వాదించాలని ప్రతి ఒక్కరికి బాల్యం మరుపురాని జ్ఞాపకం గా ఉండాలని నేటిబాలులు రేపటి పౌరులని.. బాల్యం పునాది పైనే మన జీవితం ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాల్య దశను ఎంతో చక్కగా ఆనందంగా ఆస్వాదించాలని పేర్కొన్నారు. తరువాత మండలం తాసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ తనకు నిజజీవితంలో ఎదురైన ఎన్నో విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు.. కార్యక్రమంలో ఏ వన్ గ్లోబల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బాల్యం అమృతంతో సమానమని దాన్ని ఆస్వాదించడం మన కర్తవ్యం అని తెలియజేశారు. జగన్నాథ్ మాట్లాడుతూ పిల్లలు తమ బంగారు జీవితాన్ని పిల్లల స్థాయిలో ఒక క్రమశిక్షణతో తమ జీవితాన్ని నిర్మించుకోవాలని పిలుపు ఇచ్చారు. పాఠశాలలో పిల్లలకు నిర్వహించిన వివిధ క్రీడాంశాల విజేతలకు ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ షంషీర్ ఆలీభేగ్ సౌజన్యంతో బహుమతులను అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు, డ్రాయింగ్, క్విజ్, తరగతి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. దాదాపు 120 మంది విజేతలకు ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థుల అందరికీ ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మిఠాయిలు పంచడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలల చిరునవ్వులోనె భారతదేశం భవిష్యత్తు ఇమిడి ఉందని పేర్కొన్నారు. నవ వసంతాల సుదీర్ఘ చరిత్ర గల పాఠశాల నందు ఎంతోమంది విద్యార్థులు తమ బాల్య జీవితం నుంచి ఎన్నో గొప్ప విషయాలు తెలుసుకొని తమ జీవితంలో అత్యుత్తమ వ్యక్తులుగా ఎదిగారని వక్తలు కొనియాడారు.. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఘనంగా బంగారు బాలోత్సవాలు

### ముఖ్య అతిథులుగా తహశీల్దార్ బాలకిషోర్, ఎంఈఓ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాసులు







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 14)

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూరిబాయ్ గురుకుల పాఠశాల, గిరిజన గురుకుల పాఠశాల బాలుర గవర్నమెంట్ హైస్కూల్ పాఠశాలలో "బాలలదినోత్సవం " కార్యక్రమానికి అన్నీ చోట్ల ముందుగా పండిట్ చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషోర్ మాట్లాడుతూ నెహ్రూ గారు దేశానికి మొదటి ప్రధాని అనీ , స్వాతంత్ర్యోద్యమంలో నెహ్రూ పాత్ర వివరించారు. విద్యార్థులు చిన్నప్పటినుండే దేశభక్తి , పెద్దలపట్ల గౌరవభావాలు కలిగివుండాలన్నారు.నేటిబాలలే రేపటి బాలలు , భవిష్యత్తు అన్న నానుడి నిజంచేయాలని అది ఒక సంకల్పంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. యంపిడివో శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యనంతరం భారతదేశ ఆర్థికవ్యవస్థ గాడిన పెట్టడానికి ప్రణాళికా వ్యవస్థ ఏర్పాటు చేశారు.ఆయన జీవితం ఎందరికో ఆదర్శమైనదన్నారు.బాల్య వివాహాలు చేసుకోకుండా, బాలకార్మికులు గా మారవద్దు అన్నారు. యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ నెహ్రూ గారికి చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమ ఇష్టమనీ , తను ప్రధాని అయినప్పటికీ ప్రతీరోజూ కొంతసమయం పిల్లలకోసం కేటాయించేవారనీ దాని సందర్భంగానే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా భారత ప్రభుత్వం ప్రకటించింది.నెహ్రూ గారు న్యాయవాదవృత్తిలో చేరి గాంధీ అనుచరుడుగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశపౌరులను ముందుండి నడపటం నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు.తలపై తెల్లని టోపీ , ఎదపై ఎర్రగులాబీ తో పిల్లలకూ పెద్దలకూ మనసులో చెరిగిపోని ముద్రవేసిన తొలి ప్రధాని శ్రీ నెహ్రూగారి జీవితం పిల్లలకు తెలియచేయాల్సిన అవసరముందనీ యంఇఓ ఆంజనేయులు సూచించారు. పాఠశాలలో క్రీడలు , పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో అభినందనలు తెలియజేశారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలసి బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు యంఇఓ ఆఫీస్‌లో విద్యార్థులతో కలసి మొక్కలు నాటడం జరిగింది. నాలుగు కొబ్బరిమొక్కలు స్వచ్ఛందంగా నాటిన సిఆర్‌యంటీలు మూర్తి, దుర్గారావులను యంఇఓ అభినందించారు. మండలంలోని అన్నిపాఠశాలల్లో బాలలదినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయనీ , విద్యార్థులకు వేషధారణలు, నాటికలు , విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు ,చక్కగా నిర్వహించారనీ , ప్రత్యేక వంటకాలతో విద్యార్థులకు విందుభోజనాలు ఏర్పాటు చేశారనీ వారందరినీ యంఇఓలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమలదేవి, రమాదేవి,సురేష్, గుల్షన్, చెన్నయ్య, మరియబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై ప్రజా పోరు

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, నవంబర్ 14)

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రజలు ప్రజా పోరు సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తాసిల్దార్ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు శివకవి ముకుంద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మహేష్ బాబు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం అధికారానికి వచ్చినప్పటి నుండి గత నెల రోజులుగా కూరగాయలు, నిత్య అవసర వస్తువులు, వంట నూనెలు ధరలు ఆకాశాన్నంటాయన్నారు. పండగల సందర్భంగా రోజు వారి సరుకులు కొనుగోలు లోను ధరలు ప్రభావం కనిపిస్తుందన్నారు. వెంటనే రేషన్ షాపుల ద్వారా నిత్య అవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలనికోరారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లలపై దళితులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. ఆచూకీ కనపడని ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోము అంటూనే టూ అప్ చార్జీల పేరుతో 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులకు వరద నష్టం పూర్తిగా అందజేయలేదని, ఇల్లు కాలనీలలో ఇండ్లు నిర్మాణానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించి వసతులు కల్పించాలన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని, మౌలిక వసతులు కల్పించాలని,పేదలకు భూమిపంచాలి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జెమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యం గొంతు నులిమే కేంద్ర ప్రయత్నాలను తెలుగుదేశం బలపరచడం మానుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పుట్టయ్య, యువజన సంఘ నాయకులు ఎన్ ముకుంద, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థిని లైంగిక దాడి ఘటనలో టంగుటూరు ఎస్ఐ, సింగరాయకొండ సిఐ లను సస్పెండ్ చేయాలి

## విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
## విద్యాశాఖ మంత్రి విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించాలి
## దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 14)**
కారుమంచి దళిత విద్యార్థిని లైంగిక దాడి ఘటనలో మూడు రోజులు కేసు కట్టకుండా కేసు తారుమారుకి ప్రయత్నించిన టంగుటూరు ఎస్సై సింగరాయకొండ సిఐ లను సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం కారుమంచిలోని దళిత విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆ ఘటనపై ఇప్పటివరకు పోలీస్ అధికారులు చేసిన అలసత్వాన్ని కేసు పక్కదారి పట్టించే విధానాలను నీలం అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో దళిత విద్యార్థిని పై అగ్రకుల కీచక టీచర్ వీరపనేని చెన్నకేశవులు చేసిన అనాగరిక ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధిత కుటుంబాన్ని సందర్శించాలన్నారు. ఈనెల 7వ తేదీన టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలో జెడ్పి హైస్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న దళిత విద్యార్థినిపై తెలుగు ఉపాధ్యాయుడు వీరపనేని చెన్నకేశవులు లైంగిక దాడి చేశాడు. సదరు విద్యార్థిని తల్లి స్థానిక వైద్యశాలలో చికిత్స జరిపించి టంగుటూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక వైద్యుడు విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిందని నిర్ధారణ చేశారు. అయితే టంగుటూరు ఎస్సై సింగరాయకొండ సిఐ కేసు కట్టకుండా కామాంధుడిని కాపాడేందుకు ఖాకీ కదలల్లేరు. నిందితుడు దళిత సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయుడిగా ప్రచారం చేసి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో అమాయకుడ్ని అనేక ఆంక్షలు పెట్టి వదిలేశారు. విద్యార్థిని ఒంగోలు రిమ్స్కు తీసుకువచ్చి కేంద్రంలో పెట్టి బంధువుల్ని రాజకీయ పార్టీ నాయకుల్ని దళిత నాయకుల్ని ఎవరిని అనుమతించకుండా ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు టంగుటూరు ఎస్సై మరియు సింగరాయకొండ సిఐలు అడ్డుకున్నారన్నారు. అత్యంత హేయమైన దళిత విద్యార్థినిపై అగ్రకుల కామాంధుడు జరిపిన లైంగిక దాడిని మూడు రోజులైనా కేసు కట్టకుండా టంగుటూరు ఎస్సై సింగరాయకొండ సిఐలు కీచక ఉపాధ్యాయుడికి ఖాకి గొడుగు పట్టారన్నారు. దళితుల ఆందోళనలతో గత్యంతరం లేక టంగుటూరు ఎస్సై క్రైమ్ నెంబర్ 254/24 ఫోక్సో కేసు కట్టారు. విద్యార్థిని మర్మాంగం పై సాటి విద్యార్థిని పెన్సిల్ తో పొడిచిందని పోలీసులు ప్రచారం చేశారు. బాదిత కుటుంబాన్ని సింగరాయకొండ సిఐ హాజరత్ అయ్యా నాయకత్వంలో భయభ్రాంతులను చేశారు ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్యాశాఖ మరియు ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణలో బాధ్యత విద్యార్థిని తనపై లైంగిక దాడి జరిపిన టీచర్ చెన్నకేశవలను గుర్తించింది. మంగళవారం రాత్రి నిందితుడిని అరెస్టు చేశామని సింగరాయకొండ సిఐ ప్రకటించారు కానీ దళిత విద్యార్థినిపై అగ్రకుల ఉపాధ్యాయుడు వీరపనేని చెన్నకేశవులు పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ 3(2)(%ఎ%11) ఆల్టర్ మెమో ఎందుకు వేయలేదన్నారు. అలాగే ఫోక్సో యాక్ట్ బాధితురాలని మీడియా ముందు ప్రవేశపెట్టకూడదని చట్టం చెప్తుంది బంధువులు కూడా పరామర్శించకూడదని పోలీసు అధికారులు చెప్తున్నారు. మరి పదవి విరమణకు దగ్గరైన నిందితుడైన పాఠశాల ఉపాధ్యాయుడు ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులో ముద్దాయిని ఎందుకు మీడియా ముందు చూపించలేదో సింగరాయకొండ సిఐ హాజరత్ చెప్పాలన్నారు . కావున ప్రభుత్వ పాఠశాలలో లైంగిక దాడికి గురైన బాధిత కుటుంబానికి 10 లక్షలు ఎక్స్రేషియా ప్రకటించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత కుటుంబాన్ని పరామర్శించాలని నీలం నాగేంద్రరావు నీలం నాగేందర్ రావు డిమాండ్ చేశారు.

# ధరలు పైపైకి.... ఉపాధి మాత్రం కిందికి...!

### నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి సిపిఎం






**(షణ్ముఖ వెలుగు కంభం నవంబర్ 14)**
ప్రభుత్వాలు మారిన సామాన్య ప్రజలపై భారాలు మాత్రం అరికట్టలేక పోతున్నాయని ఎన్నికల ముందు మాత్రం హామీలు ఇస్తారని గెలిచిన తర్వాత పాతఅప్పులు కొత్తఅప్పులు అంటూ ప్రజలపై భారం వేస్తూ నిత్యావసర వస్తువులు,కూరగాయలు, వంటనూనెలు అన్నీ ఆకాశమే హద్దుగా ధరలు పెంచి పేదప్రజలు మూడు పూటలా కడుపునిండా కూడు తినలేని పరిస్థితికి తీసుకొని వచ్చారని అలాగే స్మార్ట్ మీటర్ల పేరిట నిలువు దోపిడీ చేస్తున్నారని, అలాగే వెలుగొండ ప్రాజెక్టు పనులు తొందరగా పూర్తిచేయాలనీ, మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని, మార్కాపురం మెడికల్ కాలేజీ రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలని,పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని,రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు సరసమైన ధరలకు అందించాలని,రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని,గిరిజన నిరుద్యోగులకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించలేదని,రాష్ట్రంలో మహిళలు, పిల్లలు దళితులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, ఇసుక మాఫియా, మద్యం మాఫియా విచ్చలవిడిగా చలరేగి పోతున్నాయని, ఉచిత ఇసుక విధానం నేటికీ అమలు కాలేదని, భవన నిర్మాణ కార్మికులు, రవాణా వాహన యజమానులు, కార్మికులు,ర్యాంపులలో కార్మికులు, నిర్మాణదారులు యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మద్యాన్ని నియంత్రించాల్సింది పోయి విచ్చలవిడిగా మద్యం ఏరులై పారాలనుకోవడం ప్రజల ఆదాయం ఆరోగ్యం కొల్లగొట్టడం అవుతుందని,ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచమూఅంటూ ట్రూ ఆఫ్ చార్జీల పేరిట 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపడం సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నామని,స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాలు విరమించుకోవాలని, రాష్ట్ర సిపిఎం పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని కంభం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కంభం మండల కమిటీ తిరుపతిరావు, షేక్ అన్వర్, షేక్ ఖాజావలి, షేక్ రసూల్, పిక్కిలి వెంకటేశ్వర్లు, దానం, తదితరులు పాల్గొన్నారు.

# లివర్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## లివర్ మార్పిడి చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ రజనీకాంత్
## ఏషియన్ హాస్పిటల్లో ఘనంగా లివర్ వ్యాధి అవగాహన మాసోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 14)**
లివర్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెన్నై గ్లెనేగల్స్ హాస్పిటల్స్ లివర్ మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ రజినీకాంత్ పేర్కొన్నారు. లివర్ వ్యాధుల అవగాహన మాస ఉత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని సుందరయ్య భవన్ రోడ్డులో గల ఏషియన్ హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ వ్యాధులు మూడు దశల్లో ఉంటుందన్నారు. మొదటి దశలో వ్యాధిని మాత్రల ద్వారా నివారించవచ్చున్నారు. రెండు,మూడు దశల్లో లివర్ మార్పిడి తప్పదన్నారు. లేనిపక్షంలో లివర్ పూర్తిగా చెడిపోయి మనిషి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. లివర్ ను ప్రధానంగా రెండు పద్ధతులు ద్వారా మార్పిడి చేస్తారన్నారు. రక్త సంబంధీకులు ద్వారా దాత నుండి సగం లివర్ తీసి పేషెంట్ కు అమర్చడం జరుగుతుందన్నారు. కేవలం రెండు నెలల వ్యవధిలో దాత కు, పేషెంట్ కు పూర్తిస్థాయిలో లివర్ పెరిగి ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తిగా కోలుకోవచ్చన్నారు. రెండో పద్ధతిలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుండి ఒకే బ్లడ్ గ్రూపు గల వ్యక్తి లివర్ను అమర్చుడం జరుగుతుందన్నారు. అయితే దాతకు షుగర్, బిపి, దీర్ఘకాలిక వ్యాధులు, మద్యం సేవించడం వంటి వ్యాధులు ఉండకూడదన్నారు. అయితే ఇవన్నీ ప్రభుత్వ అనుమతితోనే లివర్ రీ ప్లాంటేషన్ చేయడం జరుగుతుందన్నారు. అధికంగా మద్యం సేవించే వారిలో, ధూమపానం సేవించే వారిలో, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో, జన్యుపరంగా లివర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది అన్నారు. ఊబకాయం, హైపటైటిస్ బి,సి, ఉండే వారిలో కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. లివర్ ప్లాంటేషన్ అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అన్నారు. రక్తసంబంధీకులనుండి లివర్ తీసుకొని ప్లాంటేషన్ చేయాలనుకునే వారికి రూ. 20 లక్షల మేర వైద్య ఖర్చులు అవుతాయన్నారు. బ్రెయిన్ డెడ్ దాతల నుండి లివర్ తీసుకొని ప్లాంటేషన్ చేయించుకునే వారికి రూ. 30 లక్షలు మేర వైద్య ఖర్చులు అవుతాయన్నారు. అయితే లివర్ ప్లాంటేషన్కు సీఎం సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మేరా వచ్చే అవకాశం ఉందన్నారు. మిగిలిన వాటిని దాతల సహాయం తీసుకుని వైద్యం చేయించుకోవచ్చు అన్నారు. ఏషియన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మన్నే మానస మాట్లాడుతూ లివర్ వ్యాధి వచ్చిన వారికి ఆకలి లేకపోవడం, కామెర్లు, పొట్ట టైట్ గా ఉండటం, కాళ్ల నొప్పులు వంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ప్రజలు వెంటనే అప్రమత్తమై వైద్యులను సంప్రదించడం ద్వారా త్వరగా తిన లివర్ వ్యాధి బారి న పడకుండా ఉండవచ్చు అన్నారు. గతంలో తమ వైద్యశాల ద్వారా ఇరువురు పేషెంట్లు తమ అనుభవాలను మీడియాకు తెలిపారు.

# ఆకాశవీధిలో గర్జించిన మేఘాలు

ఈ సుందర దృశ్యం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో చూపర్లను కనువిందు చేసింది. ఈ అద్భుత దృశ్యాన్ని షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ బాబు తన కెమెరాతో క్లిక్ మనిపించారు...





# నేటి బాలలే రేపటి పౌరులు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 14)**
మార్కాపురం పట్టణంలోని కమల కాన్సెప్ట్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కమల విద్యా సంస్థల అధినేత పి పవన్ కుమార్ హాజరై పిల్లలను గురించి వివరిస్తూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అన్నారు. అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు. అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారు అన్నారు.అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారు అని చెప్తూ సందేశం ఇచ్చారు. మరియు కమల కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ . యం.పి. పుల్లయ్య మాట్లాడుతూ పిల్లలు మంచి విద్య బుద్దులు నేర్చుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరు నెహ్రు జీవితాన్ని అవలంబించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిల్లలు డాన్స్‌లు, స్కిట్‌లు వేశారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేశారు.

# ఓట్టును ఢీకొన్న ట్రావెల్స్ బస్సు




**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 14)**
బేస్తవారిపేట నుంచి గిద్దలూరు కి వస్తున్న హరికృష్ణ ట్రావెల్స్ బస్సు బేస్తవారిపేట సమీపంలో ఏసీ గోడౌన్ దగ్గర ఎదురుగా వస్తున్న పాల వ్యాన్ ను తప్పించబోయి చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ నిధుల కేటాయింపు పై శిక్షణ కార్యక్రమం

### ఎంపీడీవో ఎన్ విజయ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)**
మండల కేంద్రమైన ఉలవపాడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ ఎలా చేసుకోవాలి. గ్రామ పంచాయతీలో నిధుల కేటాయింపు మరియు వాటి ఖర్చులు ఎలా చేయాలి. సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీని ఎలా అభివృద్ధి చేయాలి. పంచాయతీలో పారిశుధ్యం, వీధి దీపాలు మరియు మంచి నీరు మొదలగు వాటి గురించి, ఎంపీడీవో ఎన్. విజయ మండల అధికారులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ, మండల అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎస్ఐ





**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 14)**
మండలంలోని రావిపాడు గ్రామంలోని జెడ్ పి హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం కార్యక్రమం లో కంభం ఎస్సై నరసింహారావు పాల్గొని భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ (చాచా) పుట్టినరోజు సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కంభం ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరు నెహ్రూ (చాచా)అని పిల్లల పట్ల నెహ్రూ కి ఎనలేని ప్రేమ అని అందుకే పిల్లలు నెహ్రూని చాచా అని సంబోధిస్తారని,నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మీరు నేర్చుకునే చదువు నలుగురికి ఉపయోగపడాలని మంచి మంచి ఉద్యోగాలు సాధించి గురువుల పట్ల తల్లిదండ్రుల పట్ల క్రమశిక్షణతో ఉంటూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని,ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)

మండల కేంద్రమైన ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ గారపాటి గోపీచంద్ ప్రకాష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. ఉలవపాడు డిగ్రీ కళాశాల లెక్చరర్లు మాణిక్యరావు, బాబూరావు, స్వామి, హరిత లను ఈ సందర్భంగా ఆహ్వానించగా బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వారు విద్యార్థుల కు వివరించారు. కళాశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల వద్దనే ఆరోగ్య సేవలు

## కరేడు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 14)

మండల పరిధిలోని ఉలవపాడు కరేడు గ్రామాలలో గురువారం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో (ఎన్సిడిసిడి 3.0) ప్రారంభించడం జరిగింది. మన కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు పైబడినటువంటి వారి ఇంటి వద్ద వారందరికీ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ,గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్, పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే బీపీ, షుగర్ పరీక్షలు కూడా ఇది ప్రతి శు క్రవారం, మంగళవారం రోజులు మాత్రమే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారు ఇంటి వద్ద నే నిర్వహించడం జరుగుతుంది. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అన్నీ సచివాలయాల పరిధిలో గురువారం స్క్రీనింగ్ ప్రారంభించడం జరిగింది. ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. పై కనపరిచిన అనుమానిత క్యాన్సర్లు సంబంధిత సిబ్బంది వైద్యాధికారికి తెలియపరిచిన ఎడల అటువంటి వారిని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి ఉన్నత చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందన్నారు. ఉలవపాడు 1, 2, 3 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమన్ని ఎంపీ హెచ్ఈఓ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు స్వాతి, దివ్యత, ఏఎన్ఎం పద్మా, గోవిందమ్మ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్ పాల్గొన్నారు.

# బంగారు బాలోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 14)

బంగారు బాల్యం పేరుతో గురువారం నుంచి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పెద్దారవీడు మండలంలో ఎంపీడీవో జాన్ సుందరం, ఎంఈఓ శ్రీనివాసులు బంగారు బాల్యానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మనకోసం మనం,మా పిల్లలు మా బాధ్యత, సదా బాలల సేవలో మా కలలు, మా స్వప్నాలు, చేయి చేయి కలుద్దాం బంగారు బాల్యాన్ని అందిద్దాం.అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఇబ్రహీం ఖలీల్, యు ఆర్ డి, ఏసు రాజ్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు ఉపసంహరించుకోకుంటే పోరాటాలు తప్పవు

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హెచ్చరిక
## సిపిఎం 13వ నగర మహాసభ సందర్భంగా ప్రజా పోరు ప్రదర్శన - సభనిర్వహణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడకపోతే ప్రజలతో కలిసి వామపక్షాలు పోరాడుతాయని సిపిఎం రాష్ట్ర వి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సిపిఎం ఒంగోలు నగర 13వ మహాసభలు సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆ పార్టీ ప్రజా పోరు పేరుతో గురువారం ఒంగోలు నగరంలో ప్రదర్శన నిర్వహించింది. మున్సిపల్ కార్యాలయం నుంచి సుందరయ్య భవన్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అక్కడ సభ నిర్వహించారు. సభకు సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ అధ్యక్షులు వహించారు. వి శ్రీనివాసరావు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు ప్రజల మీద 17 వేల కోట్లు వేయనున్నారని తెలిపారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ఈనెల ,వచ్చే నెలలో ప్రజలపై ఈ భారం పడనుందని తెలిపారు. కేంద్రం చెప్పిన విద్యుత్ సవరణలో భాగంగానే ప్రజలపై భారాలు రానున్నాయని తెలిపారు. ఎన్నికల్లో గెలిస్తే విద్యుత్ ఛార్జీలు ఉండబోవని ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పారు అని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయనే విద్యుత్ బారాలు ప్రజలమై వేసేందుకుఎందుకు సిద్ధమవుతున్నారని ప్రశ్నించారు.మంచి ప్రభుత్వం అంటూ ఇళ్లకు స్టిక్కర్లు వేసుకుంటూ ప్రజలపై భారాల మాత్రం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నిర్ణయించాలి తప్ప వాళ్ళు స్టిక్కర్లు అంటిస్తే సరిపోదని ఎద్దేవా చేశారు. వ్యవసాయ రంగంలోనూ ,ఇతర పరిశ్రమలు ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ భారాలు ప్రజలపై మోపనున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు పగలకొట్టమని టిడిపి నేతలు చెప్పిన విషయాన్నిగుర్తు చేశారు. ఇప్పుడు వాళ్లే వ్యవసాయంలో స్మార్ట్ మీటర్లు ఇతర మీటర్లు తెచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని వివరించారు. భవిష్యత్తులో ఇళ్లకు కూడా పోస్ట్ పెయిడ్, ప్రీపెయిడ్ మీటర్లువస్తాయని తెలిపారు. రాష్ట్ర విభజన నాటికి మిగులు విద్యుత్ లో ఉన్న రాష్ట్రం ఇప్పుడు విద్యుత్తు కొనుక్కునే పరిస్థితి రావడానికి ఎవరు కారణమో తెలపాలని కోరారు. కేంద్రం చెప్పినట్లుగా రాష్ట్రం ఆడుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ల చేతుల్లోకి విద్యుత్ రంగ వెళ్ళిపోయిందని, ఇప్పుడు వారికి దోచి పెట్టేందుకే ప్రజలపై భారాలు మోపుతున్నారని తెలిపారు. ప్రజలపై ఒకేసారి 17 వేల కోట్లు బారాలు వేయడం గతంలో ఎన్నడూ లేదన్నారు. ఉచిత ఇసుకను ప్రజలకు ఇస్తామని ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఇసుక మాఫియా వచ్చేసి వారి ఇష్టానికి ఇసుకను అమ్ముకునే పరిస్థితి ప్రతిచోట ఉందన్నారు. భవనిర్మాణ కార్మికులు ఈ విధానాలతో నష్టపోతున్నారని తెలిపారు. నూతన మద్యం విధానం అంటూ ప్రభుత్వం మద్యం బ్రోకర్ల పాత్ర పోషిస్తుందని తెలిపారు. నాణ్యమైన మద్యం, చౌక అయినా మద్యం అంటూ చెబుతూ ప్రజలకు ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో తెలపాలని కోరారు. ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించమని అడుగుతుంటే ప్రభుత్వం మాత్రం మద్యం ధరలు తగ్గించా మని చెబుతుందని ఎద్దేవా చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గితే ప్రజలకు ఉపయోగకంగా ఉంటుందన్నారు. ఆ పని రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. 16 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయడం లేదన్నారు. రాజకీయ నిరుద్యోగులకు మాత్రం నామినేటెడ్ పదవులు ఇచ్చి భర్తీ చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారాలు, హత్యలు ప్రతిరోజు జరుగుతున్నాయని తెలిపారు. వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించడానికి, సమైక్య స్ఫూర్తిని దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. దేశంలో పాలనంత బీజేపీ చేతుల్లోకి తీసుకుని ప్రయత్నం దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ. మోడీ పాలను అమలు చేయాలని జరిగే కుట్రను వామపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని, దేశవ్యాప్తంగా దీని మీద ఉద్యమం కూడా చేస్తామని తెలిపారు. అందుకు సంబంధించి వామపక్షాలను కలుపుకొని త్వరలో కార్యాచరణ ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లా ప్రజలకు వరప్రసాదాయునిగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాన్ని తగ్గించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ నెల రోజులు గా కూరగాయలు, నిత్యావసర వస్తువులు, వంట నూనెల ధరలు ఆకాశాన్నం అంటుతున్నాయని తెలిపారు. పండుగల సందర్భంగాను, రోజువారి సరుకుల కొనుగోళ్ళలోను ధరల ప్రభావం కనిపిస్తోంది అని వివరించారు. రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ధరల అదుపుకు అన్ని చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్న యువత నిరాశకు గురవుతున్నదని తెలిపారు. డి.ఎస్సీ వాయిదా పడింది, గ్రూప్-1, గ్రూప్-2, అగమ్యగోచరంగానే ఉన్నాయని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ నగరంలో తాగునీరు, ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . టిట్కో ఇల్లు పూర్తి చేసి ప్రజలకు అప్పగించాలని వివిధ చోట్ల నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ .400 కోట్లు, మౌలిక వసతుల కల్పనకు మరో రూ .500 కోట్లు ప్రభుత్వం నుంచి రాబట్టాలని కోరారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, నగర నాయకులు దామా శ్రీనివాసులు, జి ఆదిలక్ష్మి, తంబి శ్రీనివాసులు, ఎస్ డి హుస్సేన్, తంగిరాల మహేష్, దారా వెంకటేశ్వర్లు, బీవీ రావు, కొర్నెపాటి శ్రీనివాసులు, యం.డి.యాసిన్, శ్యామ్ ,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 14)

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు బాలల దినోత్సవం వేడుకలు ప్రిన్సిపల్ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంభం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు తాటిశెట్టి ప్రసాద్ ఒంగోలు పార్లమెంట్ మైనారిటీ కార్యనిర్వహణ కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్(దాదా), సీనియర్ కాలిగ్రఫీ టీచర్ ఏవి. సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొన్నారు. అనంతరం పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడం జరిగినది. అనంతరం బాలల దినోత్సవం అని పురస్కరించుకొని, పాఠశాల యందు జరిగిన చిత్రలేఖన, చేతిరాత, వ్యాస రచనలు, ఆటల పాటల యందు ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా అత్తర్ షేక్ హుస్సేన్ దాదామాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లల్లో ప్రేమ, సహనం, శాంతి మరియు నాయకత్వపు లక్షణాలు పెంపొందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, దృఢమైన, ఆరోగ్యకర నైపుణ్యం గల భావి భారతాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతగానో ప్రాముఖ్యతను సంతరించుకుంది అని వివరించడం జరిగింది. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పిల్లలకు విద్యతో పాటుగా అన్ని రంగాలలోనూ ముందు ఉంచుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపల్ శేఖర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం బంగారు బాల్యం కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 14)

భారత మొదటి ప్రధాన మంత్రి చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అర్బన్ కాలనీలో అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, శ్రీదేవిల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో ఈరోజు చిల్డ్రన్స్ డే బంగారు బాల్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య మాట్లాడుతూ జీవితానికి నైతిక విలువలు ముఖ్యమని, బాల బాలికలు గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని,బాగా చదువుకుని సమాజానికి సేవ చేస్తూ, కుటుంబాన్ని కాపాడుకోవాలని కోరారు.అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీరాజ్, వీఆర్వో డి రాజేశ్వరి, ఏఎన్ఎం సోనీ, ఆశా వర్కర్లు పి విజయ, సిహెచ్ విజయ, పాఠశాల బాలబాలికలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం

## ప్రయాణికుల పాలిట శాపం

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 14)

రవాణాశాఖ అధికారులనిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. మాటలకు మాత్రమే పరిమితమైన రవాణా శాఖ, అధికారులు విధులు నిర్వహించడంలో చోద్యం చూస్తున్నారు. దీంతో అమాయకులు బలవుతున్నారు. ముఖ్యంగా టంగుటూరు నుంచి కామేపల్లి పరిసర ప్రాంతాలలో తిరిగే వాహనాలకు ప్రధానంగా ఆటోలకు ఏ ఒక్క వాహనానికి కూడా సరైన పత్రాలు సరిగా లేవు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ప్రయాణికులప్రాణాలు బలవ్వక తప్పదు. తనిఖీలు నిర్వహించవలసిన రవాణా శాఖఅధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అది కాస్త ప్రయాణికుల పాలిట శాపంగా మారి ప్రమాదాలకు దారితీస్తున్న ఒంగోలు రవాణా శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు సంబంధిత అంశంపై దృష్టి సారించి పత్రాలు సరిలేని వాహనాలపై చర్యలు తీసుకొని ప్రయాణికుల,ప్రాణాలకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు ఇకనైనా జిల్లా రవాణా శాఖ అధికారులు సరైన పత్రాలు లేని ఆటోలపై చర్యలు తీసుకుంటారో లేదో కాలమైన నిర్ణయించాలి!





